ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

123470

సంవత్సరం 16 సంచిక 278 | విజయవాడ ఏప్రిల్ 13, 1976 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందా రేట్లు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
1 నెలకు	7-70	8-40
3 ,,	23-10	25-25
6 ,,	46-20	50-50
1 సంవత్సరం	92-40	101-00

విడి ప్రతి : 25 పైసలు ఆదివారం : 30 పైసలు

ఆహ్వానము

రేపటి 14-4-76 బుధవారం సాయంత్రం 4-30 గంటలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ జలగం వెంగళరావుగారు రావలి విచ్చేయు సందర్భమున గొప్ప ఊరేగింపు, బహిరంగ సభ జరుగును. శాసన సభ స్పీకరు శ్రీ దేవుల దశరథరామిరెడ్డిగారు అధ్యక్షత వహించెదరు. వేలాదిగా ప్రజలు పాల్గొన ప్రార్థన.

ఇట్లు,
కలికి యానాదిరెడ్డి.
ఆహ్వాన సంఘాధ్యక్షులు.

నూతన ఆర్థిక కార్యక్రమం అమలులో తొడ్పాటు

రైతులకు అగ్రికల్చర్ కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపర్చడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా దేశంలోని రైతులకు అఖిల భారత స్థాయిలో జరిగిన వ్యవసాయ సంబంధమైన మహాసభ విజ్ఞప్తిచేసింది.

ఈ మహాసభ జరగడం ఇదే మొదటిసారి.

వ్యవసాయ వ్యవహారాలలో నేషనల్ యూనియన్‌ను ప్రారంభించాలని కూడా ఈ మహాసభ తీర్మానించింది.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మహాసభల ముగింపు సందర్భంగా ఉన్నవిస్తూ ఎలాంటి పరిస్థితులలోను ఆహార ధాన్యాల ధరలు ప్రొక్యూర్‌మెంట్ ధర స్థాయికంటే పడిపోకుండా ప్రభుత్వం చూడగలదని హామీ ఇచ్చారు

ఈ మహాసభలకు వెయ్యిమందికిపైగా ప్రతినిధులు హాజరైనారు

ప్రొక్యూర్‌మెంట్ ధరకంటె తక్కువగా పడిపోతే రైతులు ఎంతఅమ్ముకోవాలిసే అంతా కొనడానికి ప్రభుత్వం ముందుకు రాగలదని తాను రైతులకు వాగ్దానం చేసినట్టు కూడా శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

మేధావుల వలస నిరోధానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— మేధావులు వలస పోకుండా నివారించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్టు చర్యలు గైకొన్నది.

ప్రతి నెల సాంకేతిక రంగాలలో నిపుణులకు సంబంధించిన బులిటెన్‌ను ప్రచురించడం, సుమారు మూడు వేల కాపీలను వివిధ సంస్థలకు పంపిణీ చేయడం, కంపెనీలు ప్రకటించే ఉద్యోగాలకు అర్హతలను బట్టి అభ్యర్థులను పారిశ్రామిక, వైజ్ఞానిక పరిశోధనా మండలి పరిశీలన చేయడం, సంస్థలలో వచ్చే ఖాళీలకు సంబంధించిన ప్రకటనలను పరిశీలించి అర్హులైనవారిని పరిశీలన చేయడం కేంద్రం గైకొనే చర్యలలో కొన్ని

ఇవిగాక యూనివర్సిటీలు, తదితర సంస్థలలో వివిధ ప్రయివేట్ సంస్థల పెట్టుబడి క్రింద జరిగే పరిశోధనా కార్యక్రమాలలో ఉద్యోగవకాశాలుఉంటాయి సైంటిస్ట్ పూల్ పథకంనుంచి ప్రజ్ఞావంతులైన పాంకేతిక నిపుణులు శాస్త్రవేత్తలకు తాత్కాలిక ఉద్యోగాలు కూడా ఇస్తారు.

ముద్రాసుకు కృష్ణా జలాల సప్లయి సమస్యపై చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— కృష్ణానదీ జలాలను మద్రాసు నగరానికి మళ్ళించడానికి సంబంధించిన పథకం గురించి చర్చించి, తుది రూపం ఇచ్చే నిమిత్తం ఈ నెల 14 న తాను ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరుకావలసిందిగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులకు, తమిళనాడు గవర్నరుకు టెలిగ్రాంలు పంపారు.

మద్రాసుకు కృష్ణా జలాలు సరఫరా చేయించగలనని ఇటీవల ప్రధాని శ్రీమతి గాంధి మద్రాసులో జరిగిన ఉభయ కాంగ్రెస్‌ల విలీనీకరణ సభలో హామీ ఇచ్చారు.

నాయకుల ఛలోక్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 12— రాష్ట్ర హరిజన మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా నిన్న ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులు సంభవించినా దానిపై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య, కేంద్ర ఉపమంత్రి శ్రీ వెంకటస్వామి ఛలోక్తులు విసిరారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యను సాంస్కృతిక ఉత్సవాలకు ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా కోరుతూ "ఉరుములు, మెరుపులు అగుతాయి" అని చమత్కరించారు. మహాసభకు హాజరైన వేలాది ప్రజలనుద్దేశించి వర్షం వస్తుందనే ఆందోళన అనవసరమని అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య మేఘావృతమైన ఆకాశాన్ని చూపిస్తూ ఇందరం ఇక్కడ ఉండగా, మీరంతా ఇక్కడ సమావేశంకాగా వర్షం వస్తుందా? అని చమత్కరించారు.

నేటి హరిజన మహాసభలు తనకెంతో సంతోషాన్ని కలుగజేశాయని, ఈ మహాసభ నేత్రపర్వంగా వున్నదని, మరే రాష్ట్రం ఇటువంటి మహాసభ జరపలేదని అన్నారు.

సభాప్రారంభ సమయంలో ఉరుములు, మెరుపులు సంభవించి నాయకుల ఉపన్యాసాలు దుగిసేవరకు వర్షం పడలేదు. ఆ తరువాత సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.

ఆ తరువాత వర్షంగా చినుకులు పడడంపై కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి మాట్లాడుతూ "భగవంతుడుకూడా ఈ మహాసభ దృశ్యం చూసి ఆనందంతో చిరుచినుకులు చిందిస్తున్నాడు" అని అన్నారు.

బీహార్‌లో ముఖ్యమంత్రి డాక్టర్ మిశ్రా పాదయాత్ర

పాట్నా, ఏప్రిల్ 12—బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ మిశ్రా అధికారంలోకి వచ్చి నిన్నటితో రెండవ సంవత్సరం. ఈ సందర్భంగా ఆయన ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతూ ఆయన పాద యాత్ర ప్రారంభించారు.

రాష్ట్రం సర్వతోముఖ ప్రగతికి సమైక్యంగా, క్రమశిక్షణతో అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ మిశ్రా 11 రోజులపాటు పాద యాత్ర గ్రామీణ ప్రాంతాలలో కొనసాగిస్తారు.

గ్రామాభ్యుదయంపట్ల ప్రజలలో చైతన్య ప్రదీప్తికి ఉద్యమం

అపూర్వంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని పాదయాత్ర

ఏడాదిలోగా భూసంస్కరణల అమలుకు శ్రీ అహమ్మద్ విజ్ఞప్తి

బెంగుళూరు, ఏప్రిల్ 12—భూసంస్కరణలను, ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచడంలో సాధించిన అభివృద్ధిని మదింపు చేయడానికి కనీసం వారానికి ఒకసారి గ్రామాలను సందర్శించవలసిందిగా లెజిస్లేటర్లను, భూదాన కార్యకర్తలను నేడు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఉద్బోధించారు

ఇక్కడికి సమీపాన సుంకదకట్టె గ్రామంలో భూదానోద్యమం రజతోత్సవాలను ప్రారంభిస్తూ, భూదానోద్యమ లక్ష్యమైన పేదలకు భూమి పంపిణీని దేశవ్యాప్తంగా సాధించడానికి అహింసాయుత విప్లవం అవసరమని శ్రీ అహమ్మద్ అభిభాషించారు

ఆశించిన మార్పును శాసనం ఒక్కటే సాధించలేదని ఆయన అన్నారు ఆయన అయిదుగురు వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టిన భూదాన పత్రములకు సంబంధించిన పట్టాలను బహూకరించారు

సిదన ఆయన పాదయాత్ర వారోత్సవాన్ని ప్రారంభించారు ఆయన కర్ణాటక గవర్నర్ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ తదితరులు వెంటరాగా దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళారు.

ఈ వారాదియాత్ర సందర్భంలో శ్రీశక్తి బసప్ప అనే ఒక భూస్వామి ఎడెకరాల భూమిని విరాళంగా ప్రకటించారు ఈ యాత్రలో లభించిన భూమి విరాళాలలో ఇదే మొదటిది

భూదాన కార్యకర్తలు ఈ వారంలోపల బెంగుళూరు ఉత్తర తాలూకాలోని పెట్టు గ్రామాలలో పర్యటన జరుపుతారు వారు భూదానోద్యమాన్ని, ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గ్రామప్రజలకు వివరిస్తారు.

ఒక ఏడాది లోపల భూసంస్కరణల అమలు

ఒక ఏడాది లోపల భూసంస్కరణల అమలును పూర్తి చేయాలని రాష్ట్రపతి శ్రీ అహమ్మద్ జాతికి విజ్ఞప్తి చేశారు,

ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి కాలినడకన వెళ్ళి ప్రజల పరిస్థితులను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడం పాదయాత్ర ఉద్దేశమని ఆయన వివరం చేశారు.

"నేను ప్రజా సేవకుణ్ణి అని నిరూపించడానికే ఇక్కడికి వచ్చాను" అని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఉద్ఘాటించారు.

శ్రీ అహమ్మద్ సుంకదకట్టె గ్రామం నుంచి బైదార్‌హళ్ళి గ్రామం వరకు రెండు కిలోమీటర్లు పైగా దూరం స్వయంగా పాద యాత్ర జరిపారు. ఆయన మరొక బహిరంగ సభలో కూడా ప్రసంగించారు. ఈ దారిలో వున్న సుంకదకట్టె, బైదరహళ్ళి, హెరోహళ్ళి గ్రామాలను రంగురంగుల స్వాగత తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వివిధ జీవిత రంగాలకు చెందిన వందలాది ప్రజలు పాద యాత్రలో పాల్గొన్నారు. ప్రెసిడెంట్ బృందం ప్రయాణం చేసిన కారుకూడా ఊరేగింపు చెనుకభాగంలో నడిచాయి.

సుంకదకట్టె, బైదరహళ్ళి గ్రామాలలో జరిగిన రెండు బహిరంగసభలలో రాష్ట్రపతి శ్రీ జట్టి అభిభాషించారు.

లోకం తీరు



"మీరు ఎవరైనా, ఇల్లు అద్దెకు ఇవ్వడానికి మారు అభ్యంతరం లేదండి. అభ్యంతరమల్లా ఇద్దరిని మించి పిల్లలు వుండకూడదు, అంతే!"

ప్రధానిని చలింపజేసిన పాదయాత్ర

రాయబరేలి, ఏప్రిల్ 12 — 'ఇందియాలో' ప్రధాని నేడు ప్రత్యేకంగా వారి యాత్ర జరిపారు గ్రామస్తులను వారి భూకమతాలను గురించి, సంతానాన్ని గురించి, పిల్లల విద్య గురించి ప్రధాని శ్రీమతి గాంధి నేరుగా ప్రశ్నలు అడిగి సమాచారాన్ని తెలుసుకున్నారు ప్రధాని స్వయంగా ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించడం అపూర్వమైన విషయం ఇది ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంలోని ఎత్తుగడ ప్రాముఖ్యమైనది.

శ్రీమతి గాంధి ప్రజల సమస్యలను పరిశోధించారు వారు ప్రధాని వేసిన ప్రశ్నలలో కొన్నింటికి లండన్‌లోనూ మరి కొన్నింటికి దిల్లీలోనూ పూర్తిగా సమాధానాలు చెప్పారు, త్రీలలో కొందరు పూజ్యభావంతో ప్రధాని పాదాలను స్పృశించారు మరికొందరు దినపత్రికలలో ఆమెకు రక్షణాన్ని కోరుతూ వారాలు రాశారు

ప్రధాని దుఃఖమయమైన వాతావరణం నిలకించి తీవ్ర వ్యాకులిత చిత్తులైనారు [illegible] టెస్టులలో వున్నారు అని ఆమె [illegible] అన్నారు.

ప్రజల సమస్యలను అవగాహన చేసికొన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

రాయబరేలి, ఏప్రిల్ 12— ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంలోని అంశాలు అమలుపర్చడం ప్రజలలో చైతన్యాన్ని ఉద్దీపింపచేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు తన సొంత పార్లమెంటరీ నియోజక వర్గంలోని శివఘర్ ప్రాంతంలో పారిశ్రామికమైన వాదయాత్ర జరిపారు

మహాభారతీయ నాయకులైన మహాత్మా గాంధి, ఆచార్య వినోబా భావే అడుగుజాడలలో ప్రధాని శ్రీమతి గాంధి బుధ్రహ్మపురి బుంబుబెండిసు, ఎడమటి గాలుల పల్లిలచే దుమ్ము మొబ్బలను సయితం లక్ష్యపెట్టకుండా హోయాట గ్రామంవద్ద దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఎల్లెస్‌ఏలో కాలినడకన ప్రయాణం చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు శివఘర్ ప్రాంతం రాయ్‌బరేలి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఒక భాగంగా రూపొందింది శ్రీమతి గాంధి తన వాదయాత్రకు ఈ ప్రాంతాన్ని ఎన్నుకొన్నారు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, కాంగ్రెసు లెజిస్లేటర్లు ఈ ఉద్యమంలో పాల్గొంటారు.

హలూర్ గ్రామ ప్రజల స్థితిగతులను స్వయంగా చూసి తెలుసుకొనడానికై ప్రధాన మంత్రి హరిజనుల పూరిళ్ళలోకి, సంపన్నులు నివసించే ఇటుకరాతి గోడలతో నిర్మితమైన ఇళ్ళలోకి సంకోచంలేకుండా వెళ్ళారు.

ఆడంబరంలేని అమాయకులైన గ్రామీణుల జీవితాలలో ఇదొక మహత్తరమైన సంఘటన. వారి సంతోషం మిన్నులలో తాండవించింది

ప్రధాన మంత్రి హలూర్ గ్రామానికి ఇక కొలది గంటలలో వస్తారనగా చుట్టుప్రక్కల నుంచి వేలాదిమంది ప్రజలు శంఖనాదాలు, మేళ తాళాలతో స్వాగతం చెప్పడానికి వచ్చారు కొందరు ఆనందాతిరేకంతో నృత్యం చేశారు. మరికొందరు నినాదాలు చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధి పర్యటించిన దూరంలో వున్న గ్రామానికి నడిచి వెళ్ళారు ఆ గ్రామంలో సుమారు రెండు వేలమంది నాలుగు వందల గృహాలలో నివసిస్తున్నారు

ప్రధాన మంత్రితోపాటు ముఖ్యమంత్రి శ్రీ రివారీ, కార్మికసంస్థల శ్రీమతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయ్, లఘు పరిశ్రమల మంత్రి శ్రీమతి మొహినా కిద్వాయ్ వెంట వున్నారు

గ్రామీణులు తమ ఊరిలో గల సందులు గొందులలో 20 అర్థీలను అమర్చారు.

ఇరవై అర్థీ 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోని అంశాలను ప్రతిబింబించే విధంగా అమర్చారు. ప్రతి గేటు వద్ద ఒక్కొక్క మహిళ హారతి ఇచ్చి ప్రధానికి స్వాగతం చెప్పారు.

ప్రధాన మంత్రి గ్రామీణులను అడిగిన ప్రశ్నలలో కొన్ని :

ప్రధాని : ఎలా వున్నావు?

మహిళ : చాలా బాధలలో వున్నాను.

మరొక స్త్రీతో : "నీకైనా కష్టాలు వున్నాయా?

స్త్రీ : నా భూమిని స్వాధీనంచేసుకొన్నారు. 20 సూత్రాల పథకం క్రింద కేటాయించిన భూమిని లెప్‌హాల్ ఇవ్వలేదు.

ప్రధాని : (అధికారితో) ఆమె పిర్యాదును వ్రాసుకోండి.

ప్రధాని ఒక బాలునితో : ఎక్కడైనా చదువుకొంటున్నావా?

బాలుడు : అ.... ఒక బళ్ళో ఎనిమిదో క్లాసు చదువుతున్నాను.

ప్రధాని ఒక మహిళతో : నీ కెంతమంది పిల్లలు?

స్త్రీ : ఒక అబ్బాయి. వాడికి ఇద్దరు పిల్లలు.

మరొక స్త్రీతో : నువ్వేమి చేస్తూ వుంటావు?

స్త్రీ : ఒక బాలికల పాఠశాలలో టీచర్‌ను.

ప్రధాని బాల బాలికలకు వేర్వేరుగా స్కూల్స్ వున్నాయా?

స్త్రీ : వున్నాయి ప్రాథమిక తరగతులకు మాత్రం.

అధికార లెక్కలనుబట్టి ఆర్థిక కార్యక్రమంక్రింద హలూర్ గ్రామంలో 72 బీగాల భూమి ఎంచిపెట్టారు. భూమి లభించినవారిలో 43 హరిజన కుటుంబాలు కూడా వున్నాయి.

సోషలిజం సాధన కృషిలో పాదయాత్రల ప్రాముఖ్యం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— దేశంలో భూదానోద్యమం రజతోత్సవాల సందర్భంగా నేడు పాదయాత్రలు ప్రారంభమవుతాయని, ఈ పాదయాత్రలు సోషలిజం లక్ష్యసాధనకై ప్రజాస్వామ్య పంథాలో చేసే కృషిలో ప్రధానమైనవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా ఉద్ఘాటించారు.

ఆయన నిస్వార్థత అరిందియా రేడియో "స్పాట్‌లైట్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

ప్రధానమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలకు తెలియజెప్పడానికి, ముఖ్యంగా వారి సమస్యలను తెలుసుకొనడానికి పాదయాత్రం కంటె ఉత్తమమైన మార్గం మరొకటి లేదని ఉద్ఘాటించారు.

ప్రధాన మంత్రి, ఇతర కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు ఆర్థిక కార్యక్రమాన్ని ప్రచారం చేయడమేగాక, దారిద్ర్యనిర్మూలన అవశ్యకతను గ్రామీణులు హర్షించేటంగా అర్థంచేసికొనడానికి దీపపుటుందని శ్రీ బారువా అన్నారు.

"గ్రామీణ ప్రాంతాలు అప్పుడే ప్రజా వీర మైనాయి" అని ఆయన ఉద్ఘాటించారు.

పాదయాత్రలు అన్నవి సూచకమైనవి వారవి ముఖ్యంగా కాంగ్రెసు వారికి కావని "ప్రజలలో విశ్వాసానికి, ప్రజలనుంచి అవగాహనకు పాద యాత్రలన్నవి కాలకాలం నుంచి వస్తున్న సంప్రదాయమే"నని ఆయన పక్కాణించారు.

ప్రజలను స్వయంగా కలుసుకొని, వారిలో ఒకరై పోవాలని ప్రధాన మంత్రి కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారని కూడా శ్రీ బారువా పేర్కొన్నారు.

"ప్రజను నాయకులు ఆజ్ఞాపించడం అన్నది మన సంప్రదాయం కాదు. నాయకులు ఆజ్ఞాపించరు. కార్యాచరణలో ప్రజలను కలుపుకొంటారు. ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు పాత్ర కల్పిస్తాడు" అని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలోని ఆర్థికాభివృద్ధి అన్నది మన జాతీయ జీవితంలో మౌలికమైన, స్వభావ స్వభావాలలో మార్పులు తీసుకొని రాగల విధానాన్ని ప్రవేశపెట్టాలని, సమానత్వం అన్న దానికి నూతన నిర్వచనాన్ని, అర్థాన్ని కల్పించే సామాజిక పరిస్థితులను కల్పించగలదని ఆయన వివరించారు.

శ్రీ జట్టి పాదయాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి గ్రామాభ్యుదయంపట్ల ప్రజలలో చైతన్యాన్ని కలిగించవలసిన అవసరాన్ని నేడు వివరించారు.

భూదానోద్యమం రజతోత్సవం సందర్భంలో రాజఘాట్ నుంచి సుమారుపాప గ్రామం వరకు పాదయాత్రకు ప్రారంభోత్సవంచేస్తూ, ఆత్యంతిక పరిస్థితి విధింపు, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రధానోద్దేశం మహాత్మా గాంధి, నెహ్రూలు సాంఘిక, ఆర్థిక పారతంత్ర్యం నుంచి దేశాన్ని విముక్తి కావించి, పటిష్ఠమైనదిగా, సౌభాగ్యవంతమైనదిగా రూపొందించడానికి దన్నుకలలను ఆచరణలో పెట్టడమేనని శ్రీ జట్టి అభిభాషించారు.

రాజీవ్‌గాంధీ సమర్థన

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 12— ఈజిప్టు-లిబియా స్నేహ ఒప్పందాన్ని రద్దుచేయడం ద్వారా ఈజిప్టు విద్యుత్తరంగాన్ని బాగుచేయడంలో లిబియా ఆలోచించింది. ఈ సమస్యపై చైనా ఈజిప్టును సమర్థించింది.

టాక్సీ, రైలు ఢీకొనగా ఇద్దరి మృతి: దుగ్గిరాల సమీపంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12— ఇక్కడికి సుమారు 20 కిలోమీటర్ల దూరాన గుంటూరు జిల్లా దుగ్గిరాల రైలు స్టేషన్ సమీపాన హౌరా నుంచి మద్రాసు వెళ్ళే జనతా ఎక్స్‌ప్రెస్ నేటి ఉదయం టాక్సిని ఢీకొనగా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

కాపలా లేని గేటు వద్ద ఈ దుర్ఘటన జరిగింది.

టాక్సీలో డ్రయివరు, క్లీనరు మాత్రమే వున్నారు. వారే చనిపోయారు. పెళ్ళి బృందాన్ని సమీప గ్రామంలో దించి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తున్నది.

వీరిలో క్లీనరు అక్కడికక్కడే మరణించగా, డ్రయివరు విజయవాడ రైల్వే ఆస్పత్రిలో మృతి చెందాడు.

డ్రయివరు పేరు సయ్యద్‌హుస్సేన్‌అలీ. వయస్సు 27 సంవత్సరాలు.

టాక్సీ బాగా దెబ్బతిన్నది. గేటువద్దనుంచి సుమారు అర కిలోమీటరు దూరానికి రైలు ఆ కారును నెట్టుకుపోయింది.

విజయవాడ రైల్వే ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు వి. ఎస్. నిన్లా, డివిజనల్ రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. ఎస్. రామస్వామి ప్రమాదస్థలికి వెళ్ళారు.

మృతుల కుటుంబాలకు అయిదు వందల రూపాయల పరిహారం ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్టు విజయవాడ డివిజనల్ రైల్వే సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎ. రెహియన్ ప్రకటించారు.

పెదనందిపాడులో విజయవాడ స్మగ్లరు అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 12—విదేశీ మారక ద్రవ్యం నిల్వ, స్మగ్లింగ్ నివారణ (కాఫాపాస) చట్టం కింద కదపిన అర్డినెన్సు నుంచి అరెస్టు కాకుండా తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన వ్యక్తిని హఠాత్తుగా మెన్న అరెస్టు చేశారు.

'కాఫాపాస' చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి కదపిన సంవత్సరంపర్యంతరగా పరారీలో వున్న విజయవాడకు చెందిన వి. వెంకటేశ్వర పభప్రసాదరావు అనే వ్యక్తిని పదవ తేదీన [illegible] గుంటూరు జిల్లా పెదనందిపాడులో మందులు, దుస్తులు అమ్మే ఒక షాప్‌లో హఠాత్తుగా దాడి చేసి అరెస్టు చేసినట్టు సెంట్రల్ ఎక్సయిజ్ బంగారం నిరోధక, కస్టమ్స్‌శాఖ సూపరింటెండెంటు శ్రీ వి. ఎస్. చౌదరి నేడు తెలియచేశారు.

రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపడానికి ఈ వ్యక్తిని వెంటనే విజయవాడ పోలీసులకు స్వాధీనం చేశారని ఆయన తెలిపారు.

దారి మళ్ళించిన ఫిలిప్పయిన్ జెట్

కలకత్తా, ఏప్రిల్ 12— ముగ్గురు హైజాకర్లతో సహా మొత్తం 15 మందితో ఫిలిప్పయిన్స్ ఎయిర్ లైన్స్‌కు చెందిన డిసి-8 జెట్ విమానం కరాచీ వస్తున్నది. విమానం దిగడానికి సౌకర్యాలు కల్పించజాలమని పాక్ ప్రభుత్వం అనుమతి నిరాకరించినా కూడా ఆ విమానం వస్తున్నది.

విమానాన్ని కరాచీలో దింపడంకంటె మార్గం లేదని విమానాన్ని దారి తప్పించిన ముగ్గురు పట్టుపడుతున్నట్టు విమానం కెప్టెన్ తెలియజేశారు.

హరిజనుల ఆర్థికస్థితి మెరుగైతేనే అస్పృశ్యతా నిర్మూలన: శ్రీమతి మరగతం చంద్రశేఖర్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— "హరిజనుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలి. వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టు సహాయపడాలి. అప్పుడు మాత్రమే అస్పృశ్యతను నిర్మూలించడం సాధ్యం కాగల"దని అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖరం అభిప్రాయపడినారు.

ఇక్కడ జరుగుతున్న హరిజన మహాసభల సందర్భంగా ఒకసదస్సులో ఆమెవీడ్కోలు ప్రసంగం చేస్తూ ఉద్యోగాలు సంపాదించడం ద్వారా లేదా స్వయం ఉపాధి పథకాల ద్వారా హరిజనులు స్వతంత్రులు కావడం అవసరమని అన్నారు.

శ్రీమతి చంద్రశేఖరం తన ప్రసంగం కొనసాగిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత హరిజనుల స్థితిగతులను మెరుగు పర్చడానికి చాలా కృషి జరిగిందని, అయినా జరుగవలసినది. ఇంకా చాలా కలదని చెప్పారు. ప్రభుత్వ సంస్థలు, హరిజన సంక్షేమం కోసం కేటాయించిన మొత్తాలను మాత్రమేకాక, సాధారణ నిధుల నుంచి కూడా ఇందుకు ఖర్చుచేయాలని, ఇది జరిగితే తప్ప, అందరు వాంఛిస్తున్న మేరకు హరిజనుల స్థితిగతులు మెరుగుపడడం సాధ్యపడదని ఆమె అన్నారు.

20 అంశాల కార్యక్రమంవల్ల జరిగిన మేలు

20 అంశాల కార్యక్రమం హరిజనులకు పెక్కు విధాల సహాయపడిందని శ్రీమతి చంద్రశేఖరం పేర్కొన్నారు. జాతిపిత అయిన మహాత్మ గాంధి అస్పృశ్యత నిర్మూలనకు ఇచ్చిన ప్రాముఖ్యాన్ని ఆమె గుర్తుచేసి, కొన్ని గ్రామాలలో ఇప్పటికీ కూడా అస్పృశ్యత వున్నందుకు విచారం వ్యక్తం చేశారు. ఈఅంశంగురించి హరిజన సహాసభకు వచ్చిన మూడు విజ్ఞప్తులను పరిశీలించడం జరిగిందని శ్రీమతి చంద్రశేఖరం వివరించారు. షెడ్యూల్డ్ తరగతులకుచెందినవారు ఒకగ్రామంలోపాదరక్షలు ధరించరాదని, హరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న కార్యకర్తలు ఒక క్రిమినల్ కేసులో ఇరుక్కొన్నారని ఒక విజ్ఞప్తిలో వున్నదని ఆమె పేర్కొన్నారు.

భూమి సంస్కరణలు

శ్రీమతి చంద్రశేఖరం తమ ప్రసంగంలో భూమిసంస్కరణల సంగతిని ప్రస్తావించి, తమ భూములను నిలబెట్టుకొనే నిమిత్తం పెద్ద పెద్ద భూస్వాములు అక్రమ పద్ధతులు అనుసరించిన పరితనంగా మిగులు భూములు చాలా కొద్దిగామాత్రమే లభిస్తున్నాయని చెప్పారు. ఆ భూస్వాములే వ్యవసాయ కార్మికులకు చెల్లించవలసిన కనీస వేతనాల కంటే తక్కువ వేతనాలు ఇస్తున్నారని ఆమె వివరించారు.

ఇట్టి అన్యాయాలను కొనసాగనివ్వరాదని ఆమె విజ్ఞప్తిచేశారు.

వెట్టిచాకిరి రద్దుపట్ల హర్షం

వెట్టిచాకిరి నంగతిని ఆమె ప్రస్తావించి, ఈ విధానాన్ని రద్దుచేసిన చట్టం ఎలా అమలు జరుగుతున్నది కనిపెట్టి చూస్తూండేందుకు నిజా సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినందుకు హర్షంప్రకటించారు. అయితే ఆసంఘంలో సభ్యులుగా హరిజనుల సేవకు అంకితమయినవారు మాత్రమే వుండాలని ఆమె సూచించారు.

హరిజనులకు రాష్ట్రప్రభుత్వం నివేశన గృహాలను, ఇళ్ళ స్థలాలను ఇస్తున్నందుకు కూడా ఆమె హర్షం ప్రకటించారు. ఈ యేడు ఆరు లక్షల మంది హరిజనులకు నివేశన స్థలాలు ఇవిస్తాయని తనకు చెప్పారని ఆమె అన్నారు.

1976 ఏప్రిల్ 13 మంగళవారం	1976 ఏప్రిల్ 14 బుధవారం
శ్రీ నందనామ సంవత్సర చైత్ర శు॥చతుర్దశి:రా॥9-07 ఉత్తర: ఉ॥ 8-01 హస్త: తె॥ 5-03 వ: సా॥ 3-23 నుంచి 4-47 వరకు	శ్రీ నందనామ సంవత్సర చైత్ర శు॥ పౌర్ణమి: సా॥ 5-19 చిత్త: రా॥ 2-02 వర్జ్యం: మ॥12-08 నుంచి 1-27 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పాదయాత్రల ఉద్యమం

ఒక సమయంలో ప్రపంచ దృష్టిని సయితం ఆకర్షించిన భూదానోద్యమాన్ని ఆచార్య వినోబాభావే తెలంగాణాలోని పోచంపల్లి గ్రామం నుంచి ప్రారంభించి నేటికి ఇరవై అయిదు సంవత్సరాలైంది. ఇప్పుడు ఆ ఉద్యమం రజతోత్సవ వారం జరుగుతున్నది.

శ్రీ వినోబా తన ఉద్యమాన్ని కార్లలో, రైళ్ళలో, విమానాలలో ప్రయాణంచేస్తూ కాక, పాదయాత్ర చేస్తూ కొనసాగించారు. 1951 సెప్టెంబరు నుంచి ఇప్పటికి ఆయన పాదయాత్రద్వారా ప్రయాణంచేసిన దూరం నలభై వేల మైళ్ళకు పైగానే.

ఈ విషయంలో శ్రీ వినోబా భావేకి ఆదర్శం గాంధీజీ. "భారత దేశం నివసించేది గ్రామాలలోనే" (ఇండియా లివ్స్ ఇన్ హర్ విలేజెస్) అన్నది గాంధీజీ సూక్తి. నిజం కూడా అంతే. ఈనాటికీ సూటికి 80 వంతుల మంది ప్రజలు గ్రామాలలోనే నివసిస్తున్నారు. అందువల్ల భారతదేశం గ్రామాల సమాహారమే. ఈ గ్రామాలు, వాటిలోని కోట్లకొలది ప్రజలు ఆర్థికంగా, సాంఘికంగా, ఇతర విధాలుగా వికాసం చెందినప్పుడే భారత దేశానికి నిజమైన వికాసం. గ్రామాలను విడిచి భారత దేశాన్ని ఊహించలేము.

కనుకనే, గాంధీజీ తన సందేశాన్ని వినిపించడానికి పట్టణాలతోపాటు పల్లెలకు విశేష ప్రాధాన్యమిచ్చారు. పల్లెనుంచి పల్లెకు పాదయాత్ర చేస్తూ పోయేవారు. ముఖ్యంగా ఉప్పుసత్యాగ్రహ సమయంలో దండియాత్ర, దేశ విభజన సమయంలో నౌఖాలీజిల్లా పాదయాత్ర దేశ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టాలు.

గాంధీజీలో ఆధ్యాత్మిక వారసుడైన శ్రీ వినోబా గాంధీజీ అడుగుజాడలలోనే నడుస్తూ తన భూదానోద్యమ సందేశాన్ని గ్రామీణ ప్రజాకోటికి వినిపించారు. తిరిగి ఈనాడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ నూతన ఆర్థిక కార్యక్రమ సందేశాన్ని దేశానికి వినిపించడానికి గాంధీజీ, వినోబా భావేల అడుగుజాడలనే ఎంచుకున్నారు. ఆమెతోపాటు నేటి నుంచి ఒక వారం రోజుల పాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, కాంగ్రెసు అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు, లెజిస్లేటర్లు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఇది ఒక విధంగా కాక, పెక్కు విధాలుగా శ్రీ వినోబా సిద్ధాంతాలకు, మన విజయంగా భావించవచ్చు.

పంచవర్ష ప్రణాళికలద్వారా, ఇతర విధాలుగా మనం కలచిన సుమారు ఇరవై అయిదేళ్ళలో ఎంతో అభివృద్ధిని సాధించకపోలేదు. వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి విశేషంగా పెరగకపోలేదు, జాతీయ సంపద వృద్ధి కాకపోలేదు. కాని, వీటి ఫలితాలు ప్రజలలో అధిక సంఖ్యాకులకు అందలేదు. కాగా, సూటికి 40వంతుల మంది కటిక పేదరికంలోనే జీవిస్తున్నారు. దీనికొక ముఖ్యకారణం గ్రామాల అభివృద్ధికి అగ్రప్రాధాన్య మివ్వకపోవడమే. మొదటనే పేర్కొన్నట్టు గ్రామాభివృద్ధిని మించిన దేశాభివృద్ధి లేదు.

ఈ సత్యానికి ప్రధాని ఇరవై సూత్రాల కార్యక్రమం విశేష ప్రాముఖ్య మిస్తున్నది. అయితే, కేవలం ఏదో కొన్ని శాసనాలు చేసినంతమాత్రాన, ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు జరిగినంత మాత్రాన ఆ కార్యక్రమం జయప్రదం కాబోదు. లక్షలాది గ్రామాలలో అది ఏ విధంగా అమలుజరుగుతున్నదో, దాని ఫలితాలు కోట్ల కొలది గ్రామీణులకు ఎంతవరకు అందుతున్నవో నా యకులు, ప్రజాప్రతినిధులైనవారు స్వయంగా తెలుసుకోవాలి. తమ నిర్ణయాలు తూచా తప్పక త్వరితంగా అమలుజరిగేటట్టు చూడాలి. ఇందుకు ఒక పాదయాత్రా సప్తాహం చాలని మాట నిజమే. కాని, ఈ మహత్కార్యం పట్ల వారి దృష్టిని మరలించడానికైనా అది తోడ్పడగలదని ఆశించవచ్చు.

కేంద్ర ఉద్యోగులపై అభియోగాల విచారణ

త్వరగా తెమల్చాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12-తమ మంత్రిత్వ శాఖలలో క్రమశిక్షణ, నిఘాశాఖకు సంబంధించిన అభియోగాలు వున్న వారందరి వ్యవహారాన్ని సమీక్షించి, త్వరగా వాటిని పరిష్కరించే చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అందరిని నిబ్బంది శాఖ అభ్యర్థించింది.

కేంద్ర సేవా పరిశోధన (బ్యూరో) మంచిని చాలా మందికి పదోన్నతి జరిపిన వారిపై వచ్చిన ఆరోపణలను గురించిన ప్రాథమిక విచారణ సాధారణంగా మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయవలసిందిగా ఈ సంవత్సరం ప్రారంభంలో నిఘా విభాగం ప్రధానాధికారులను నిబ్బంది శాఖ ఆదేశించింది.

నేరారోపణ పత్రం జారీచేయడానికి, దానికి సంబంధించిన నివేదికను దాఖలు చేయడానికి మధ్యవ్యవధి మామూలుగా ఆరు నెలలకు మించరాదు.

ఈలోగా, పరిపాలనా నిర్వహణ శాఖలలోని నిఘా విభాగాల ప్రధానాధికారులు, నేరాలు అసలు జరుగకుండా నిరోధించే నిఘా చర్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు. ఇలా చేయాలంటే అవినీతి పద్ధతులను పెంపొందించడానికి వీలుగా ఇప్పుడు అమలులో వున్న పద్ధతులన్నింటిని క్షుణ్ణంగా సమీక్షించవలసి వుంటుంది. అవినీతి పద్ధతులను నిరోధించడానికి కేంద్ర నిఘా సంఘంలో ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయడం జరిగింది.

క్రమశిక్షణ ఉల్లంఘన అభియోగాల సందర్భాలలో చర్యలు తైకొనడంలో కాలయాపనను తగ్గించడానికి నిఘా సంఘం చేసిన సూచనలు నిబ్బంది శాఖ పరిశీలనలో ఇప్పుడు రంపు

చెరకు పంటకు పట్టే రకరకాల తెగుళ్ళు నివారణలు

(క్రిందటి మంగళవారం తరువాయి)

పొగమంచు పుడుగు మచ్చెలద్వారా రాష్ట్ర ప్రాంతాలకు వ్యాపిస్తుంది. చెరకునకు రక్షణకు ఏర్పరచిన తరువాత పొలాలు పుడుగు అధికమైన చెంది రక్షణపుల వద్ద చేరి క్రమేపి చెరకుగడ అంతటా వ్యాపిస్తుంది. వర్షకాలం తరువాత పుడుగు అభివృద్ధి చెంది ఎక్కువగా చెరకు గడియ భాగంలో రసబడుతాయి. ఆకుల తొడిమలు చెరకు గడియకు అంటిపెట్టుకొని వుండే రకాలకు ఈ పుడుగు బాధ హెచ్చు. గుంపులు గుంపులుగా ఈ పుడుగులు చెరకు గడమీద కనిపించి రసం పీల్చివేస్తాయి. చెరకు లెరకు క్రుక్కిపోతుంది. చెరకు రికారం 40 శాతంపైగా తగ్గుతుంది. రసంలో రంజకద్రవ్యం ఏనిమిది శాతంపైగా తగ్గుతుంది. ఈ పుడుగుల పైన మైనంవంటి పదార్థం కప్పబడిన గుండ్రంగా చుక్కలవలె కనబడుతుంది. ప్రస్తుతం ఇది సర్కారు జిల్లాలలో ఎక్కువగా కనబడుతున్నది.

చెరకు నాటేటప్పుడు శ్రద్ధవహించి ఈ పుడుగు కనబడిన ప్రాంతాల నుంచి విత్తనం తేకూడదు. చీడలు, తెగుళ్ళులేని మంచి విత్తనం వాడాలి. విత్తనం నాటే ముందు చెఱకు ముచ్చెలను వేడినీళ్ళలో 44 డిగ్రీ సెంటి గ్రేడు వద్ద 30 నిమిషాలు వుంచి తీసి, చల్లారిన తరువాత నాటాలి. లేక మలాథియాన్ ఇ. సి. 50 మంది 0.1 శాతం అనగా 200 మిలీ లీటర్లమందును 100 లీటర్ల నీటిలో కలిపి ఆ ద్రావణంలో ముచ్చెలను 15 నిమిషాలువుంచి తీసినాటాలి. ఈ పద్ధతిని తప్పక అవలంబించాలి. చెరకు రోటలు ఎదిగిన తరువాత నాటిన నాలుగు మాసాలలో గడలను అంటిపెట్టుకొని వుండే ఎండుఆకులు తొడిమలతో సహా తెంచివేయాలి. ఆకులు తీసిన తరువాత గడలపై మలాథియాన్ 0.1శాతం మందు అనగా 720 మిల్లీలీటర్ల మందును 360లీటర్లనీటిలో కలిపి చల్లాలి. లేదా డైమిథోయేట్ ఇ. సి. 30 మంది(రోగారు) 0.1 శాతం అనగా 330 మిల్లీ లీటర్ల మందును 100 లీటర్ల నీటిలో కలిపి చల్లాలి. ఎకరానికి 360లీటర్ల మందు, నీళ్ళు కావాలి. గడలు బాగా తడిసి ఆకుల తొడిమలలోనికి మందు నీళ్ళు పోయేట్టు పిచికారి చేయాలి.

పైనిస్టాన్ లేక సాల్వరిక్సు గుళికలు ఎకరానికి 20కిలోలు చొప్పున దుబ్బులమొదట 3-4అంగుళాల లోతున గాళంతీసి మందు గుళికలువేసి మట్టితో కప్పాలి. గుళికలతోపాటు 10-15 కేజీల యూరియా కలిపివేసినమందు త్వరగా పనిచేస్తుంది.

చెరలు (పెరపైట్సు):—చెరలు చీడ పనల చేసి చెరకు భూములలోను, ఎర్రచెర్కు నేలలలోను ఎక్కువగా కనిపిస్తాయి. చెరకు ముచ్చెలను తొలచి కప్పు రసీపేస్తాయి. మొలక చెల్లకుంటుంది. ఎదిగిన చెరకు కింద భాగానికి చెరలు పట్టడంవల్ల దుబ్బులు చచ్చిపోతాయి. లిండేన్ 10శాతం గుళికలు ఎకరానికి నాలుగు కిలోగ్రాములు ముచ్చెలు నాటే ముందు దాళ్ళలో వేయాలి. హెప్టాక్లోర్ అయిదు

పోటీ పంటలు

శాతం లేక క్లోరిడేను 14 శాతం లేక ఆల్డ్రిన్ అయిదు శాతం మందులు ఎకరానికి 20 కిలోగ్రాములు చొప్పున చెరకు నాటే ముందు భూమిలో వేసి మట్టితో కలియబెట్టాలి. తోటకు నీరు దగ్గర దగ్గరగా కట్టాలి.

పైన ఉదహరించిన అయిదు పుడుగులు కాక పిందివల్లి (మిలీబగ్గు), పేలు (మైట్సు) మిడతలు, కాండం తొలుచు పురుగు (ఇంటరు నోడు బోరరు) శిఖరం తొలుచు పురుగు (టాప్ షూట్ బోరర్) చెరకు పైరునకు నష్టం కలుగజేస్తాయి.

పిందివల్లి (మిలీబగ్గు) ఒరుపు ఎక్కువగావున్న సంవత్సరాలలో నీటి పనల చేసి తోటలలో ఎక్కువగా కనిపిస్తుంది. ఆకుల తొడిమల దగ్గర తెల్లగా పుడుగులు కనబడతాయి. మార్చి-ఏప్రిల్ మాసాలలో ఎక్కువగా కనబడుతాయి. మలాథియాన్ మందు 0.2 శాతం (400 మిల్లీలీటర్ల మలాథియాన్ ఇ. సి. 50 మందు 100 లీటర్ల (నీటిలో కలిపి)గాని మెనిట్రోథియాన్ మందు 0.03 శాతం (60 మిల్లీలీటర్ల మెనిట్రోథియాన్ ఇ. సి. 50 మందు 100 లీటర్ల నీటిలోకలిపి) చల్లాలి. ఎకరానికి 360 లీటర్ల మందు నీళ్ళు కావాలి.

పేలు :- (మైట్సు) వేసవిలో వాడలేని సమయంలో ఆకుల మీద ఇవి చేరి రసం పీల్చుతాయి. ఆకులపై ఎర్రమచ్చలు ఏర్పడుతాయి. పేలు లగ్గడానికి పెరా థియాన్ ఇ.సి. 50 మందు 20 మిల్లీ లీటర్ల మూడు లీటర్ల నీటిలో కలిపి రెండు సార్లు వారానికి ఒకసారి చల్లితే తగ్గుతుంది. ఎకరానికి 360 లీటర్ల మందు నీళ్ళు కావాలి. నీటిలో కరిగే గంధకం మందు 29 గ్రాములు నాలుగున్నర లీటర్ల నీళ్ళలో కలిపి ఆకులపై చల్లి కూడా ఈ పుడుగును నివారింపవచ్చు.

మిడతలు:- (గ్రాస్‌హాపర్సు):- ఒక్టాక్లోరోస్పుడు మిడతల సంఖ్య మితిమీరి చెరకు ఆకులను ఈనెలను వదలిపెట్టి సంపూర్ణంగా తినివేస్తాయి. బి.హెచ్.సి 10 శాతం పొడిమందును ఎకరాకు 10 కిలోగ్రాముల చొప్పున చల్లి నివారింపవచ్చు.

కాండం తొలుచు పురుగు (ఇంటరు నోడు బోరరు) : తొలుచుపురుగు నివారించడానికి 0.04 శాతం ఎండ్రిన్, ఇ.సి. 20 శాతం మందును, అనగా 200 మిల్లీలీటర్ల మందును 100 లీటర్ల నీటిలో కలిపి చెరకు మొక్కలు 120 రోజులు వయస్సు దాటిన తరువాత పిచికారి చేయాలి. మూడువారాల కొకపర్యాయం మూడుదఫాలు పిచికారి చేయాలి. ఎకరానికి 360 లీటర్ల మందునీళ్ళు కావాలి.

శిఖరం తొలుచు పురుగు :- (టాప్ షూట్ బోరర్) ఈ పురుగు నెడ్డెంబరు నుంచి మార్చి వరకు అగుపడుతుంది. మొక్కమోవు (శిఖరం) తొలచడం వల్ల మోవు చచ్చిపోతుంది. కణుపుల కళ్ళ నుంచి మొలకలు వస్తాయి. ఎండ్రిన్ ఇ. సి. 20 మందు 0.02 శాతం అనగా 100 మిలీ లీటర్ల మందును 100 లీటర్ల నీటిలోకలిపి పిచికారి చేయాలి. ఎకరానికి 360 లీటర్ల మందు నీళ్ళు కావాలి.

—శ్రీ గోనా రామారావు

రాజ్యాంగం హరిజనులకు కల్పించిన సౌకర్యాలు

స్వరాజ్యం కోసం సమరం జరిగే రోజులలో మహాత్మా గాంధి, జవహర్ లాల్ నెహ్రూ, తదితర జాతీయ నాయకులు అట్టడుగున పడివున్న వారిని సమున్నతపరచడానికి, అంటరానితనాన్ని నిర్మూలించడానికి రంకణం కట్టుకొన్నారు. డాక్టరు అంబేద్కర్ వారికి ప్రత్యేక సదుపాయాలు, రక్షణలు కలుగచేయడానికి ఎంతోకృషి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ చట్టం రూపొందింది. ప్రజలందరికి న్యాయం కలుగచేయడం, సమానావకాశాలు కల్పించడం, ప్రజల మధ్య విభేదం పాటించకుండడం, సౌభ్రాతృత్వం పెంపొందించడం రాజ్యాంగచట్టం ధ్యేయం. అయితే, సాంఘిక దురాచారాలకు గురియై అట్టడుగున పడివున్న హరిజనుల బలోపేతికి కొన్ని రక్షణలు, ప్రత్యేక సదుపాయాలు రాజ్యాంగ చట్టంలో పొందుపరచారు. వాటి అమలుకు కాలపరిమితి నిర్ణయించారు.

విద్యా సదుపాయాలు

హరిజనుల అభివృద్ధికి విద్య తోడ్పడుతుంది. విద్యవలన మూఢ విశ్వాసాలు తొలగిపోతాయి. తమ హక్కుల కోసం ఆందోళన సాగించడానికి ధైర్యం కలుగుతుంది. ఆర్థిక స్థోమత, సమాజంలో గౌరవం లభిస్తాయి. అందువలన రాజ్యాంగ చట్టంలో విద్యా సదుపాయాలు కల్పించే ఆర్టికిల్సు పొందుపరచారు. ఆర్టికిల్ 46 (ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు హరిజనులకు, బలహీన వర్గాల వారికి విద్యాసదుపాయాలు, ఆర్థిక స్థోమతను కలుగ చేయవలసివుంది. ఈ సదుపాయాలు కల్పించడంలో న్యాయసంబంధమైన చిక్కులు ఏర్పడినందున, 1951 లో ప్రాథమిక హక్కులకు సంబంధించిన 15, 29 (2) ఆర్టికిల్సు సవరించారు. ఈ సవరణవల్ల విద్యా సంస్థలలో కొంత శాతం సీట్లు కేటాయింపుకు విద్యాసంబంధంగా ప్రత్యేక సదుపాయం కల్పించడానికి ప్రభుత్వాలకు అధికారం లభించింది.

ఆర్థిక సదుపాయాలు

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు లభించే వేతనాలు చాలాతక్కువ. సంవత్సరం పొడుగునా వారికి పనులు లభించవు. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయకూలీలు ఆర్థికంగా ఎంతో యిబ్బందిపడుతున్నారు. వ్యవసాయ కూలీలలో ఎక్కువ శాతం హరిజనులే. అట్టి కూలీలకు ఆర్థికస్థోమతను కల్పించడానికి పని రాజ్యాంగ చట్టం తోడ్పడుతుంది.

43వ ఆర్టికిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు సుఖవంతమైన జీవితాలను గడిపడానికి సరిపోయే వేతనాలుంటింపచేయాలని వుంది. అంతేకాక, వేతనాలకు సంబంధించి సంతవరకు ఒకే విధమైన పనికి స్త్రీ, పురుషుల మధ్య ఆర్టికిలు 39 (డి)ప్రకారం వివక్షత పాటించకూడదు. శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో ఇది ఒక అంశమైనందున, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధవహించి కూలీలకు కనీస వేతనాల చెల్లింపు పెంచాయి. ఒకే విధమైన పనిచేసే స్త్రీలకు, పురుషులకు సమాన వేతనాలు ఇవ్వాలని నిర్ణయించాయి.

ఉద్యోగాల రిజర్వేషన్లు

ఆర్టికలు 16(1)ప్రకారం ప్రభుత్వోద్యోగాలలో ప్రజలందరికీ సమానావకాశాలు కలుగచేయవలసి వుంది. అలాంటప్పుడు విద్యలో వెనుకబడిన హరిజనులకుప్రభుత్వ ఉద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం దొరకదు. దుర్లభమవుతుంది. అందువలన ఈ ఆర్టికిల్‌లో నాలుగవ క్లాజును చేర్చారు. ఆర్థికిల్ 16 (4) ప్రకారం ప్రభుత్వోద్యోగాలలో హరిజనులకు కొంతశాతం సీట్లు కేటాయించడానికి రాష్ట్రాలకు అధికారం లభించింది. ఉద్యోగాలలో హరిజనులకు గల హక్కులు 33వ ఆర్టికిలులో పేర్కొన్నారు. దా నిచ్చకారం రిజర్వేషన్ చేయని ఉద్యోగాలలో కూడా అర్హత కలిగిన హరిజనులను నియమించడానికి వీలుకలుగుతుంది.

పార్లమెంటు, అసెంబ్లీలలో రిజర్వేషన్లు

హరిజన ప్రతినిధులయితే తమ ప్రజల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయగలరని విశ్వాసంలోను, పరిపాలనలో కూడా వారికి అవకాశం కల్పించడం కార్యమనే ఉద్దేశంతోను, పార్లమెంటులో, అసెంబ్లీలలో కొన్ని స్థానాలు ప్రత్యేకించారు. ఆర్టికిల్సు 330, 332 ప్రకారం ఈ సదుపాయాలు వారికి లభిస్తాయి. రిజర్వుడు స్థానాలకు హరిజనులు మాత్రమే పోటీ చేయవలసి వుంటుంది. అయితే, జనరల్ సీట్లకు హరిజనులు కూడా పోటీచేయవచ్చు. మొదట ఈ రిజర్వుడు స్థానాల కొనసాగింపుకు గడువు నిర్ణయించబడింది. అయితే, హరిజనులు అనుకొన్నంత అభివృద్ధి చెందనందున రిజర్వుడు స్థానాల కేటాయింపు గడువును మరికొన్ని సంవత్సరాల వరకు పొడిగించారు.

అస్పృశ్యతా నిర్మూలన

అంటరానితనం ఒక సాంఘిక దురాచారం. తరతరాలుగా వున్న ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నవి. ప్రజాస్వామ్యంలో వివిధ కులాల, జాతుల మధ్య సామరస్య సమైక్యత అవసరం. అందువల్ల ఆర్టికిలు 17 అస్పృశ్యత పాటింపును నిషేధించింది. అంతే గాక, దాని పాటింపును నేరంగా పరిగణించి వర్గంగా తీర్చివిడ్డపచ్చు.

పార్లమెంటు అంటరానితనం పాటింపును నిషేధిస్తూ ఒక ప్రత్యేక శాసనం చేసింది.

హరిజనులను హిందువులు సాధారణంగా తమ దేవాలయాలలోనికి రానివ్వరు. అందుకొరకు హరిజనులకు, సవర్ణులకు మధ్య గతంలో ఎంతో కుర్షణ జరిగింది. ఇట్టి సంఘటనలు జాలిన మైత్రీతత్వ మంచిదికాదని మన జాతీయనాయకులు గ్రహించారు. అందువల్ల హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించడానికి భావించారు. 25వ ఆర్టికిలు కింద హరిజనులకు హిందూదేవాలయాలలో ప్రవేశార్హత కలిగించే శాసనాలు చేయడానికి అవకాశం కలిగింది.

స్పెషల్ ఆఫీసర్ నియామకం

338 వ ఆర్టికిలు కింద రాష్ట్రపతి స్పెషల్ ఆఫీసరును నియమిస్తారు. ఆ ఆఫీసరును షెడ్యూల్డు కులాల, తెగల కమిషనర్ అంటారు. 338 (2)వ ఆర్టికిలు ప్రకారం హరిజనులకోసం ఏర్పాటు చేసిన రక్షణలు, ప్రత్యేక సదుపాయాలు అమలు చేసే తీరును సమీక్షించి, వారి సమున్నతికి తీసుకొనదగు చర్యలను సూచిస్తూ రాష్ట్రపతికి ఒక నివేదికను సంపూరాలు. ఆ కమిషనర్ ఇప్పటివరకు పెక్కు నివేదికలను సమర్పించారు. వారి అభివృద్ధికి ఆధునాతనమైన సలహాలు అమలుచేస్తున్నారు.

వారికి రాజ్యాంగచట్టం కలుగచేస్తున్న సదుపాయాలకు కాలపరిమితి నిర్ణయించారు. అలాగానే వారిని అభివృద్ధిలోనికి తీసుకొనివారాలి. లేనియెడల కాల పరిమితిని తిరిగి పొడిగించవలసి వుంటుంది. రాజ్యాంగచట్టం ప్రసాదించిన పెక్కు సదుపాయాలను. వ. తప్పకుండా అమలు చేయగలిగితే హరిజనులను అనతికాలంలోనే పురోగామి వర్గంగా తీర్చివిడ్డవచ్చు.

పాఠకుల వాక్కు

పొగాకు రైతులకు బోనస్

ఢిల్లీలో జరుగుతున్న భారతీయ వ్యవసాయ కాంగ్రెసులో ఆంధ్ర ప్రతినిధి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— అఖిలభారత స్థాయిలో పొగాకు రైతుల సంస్థను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి అయినదని పొగాకు బోర్డు సభ్యుడు శ్రీ టి. సీతారామయ్య నేతృత్వంలో ప్రకటించారు. వ్యవసాయ వ్యవహారాల భారతీయ మహాసభలో పాల్గొనేందుకై ఇక్కడకు వచ్చిన 25మంది సభ్యులు గత బృందానికి శ్రీ టి. సీతారామయ్య నాయకత్వం వహిస్తున్నారు.

బృందంలో నెల్లూరు, ఒంగోలుకు చెందిన పొగాకు రైతులు కూడా వున్నారు. తమ సమస్యలకు ఒక పరిష్కార మార్గం చూపుతుందని ఆశించి భారత స్థాయిలో రైతుల సంస్థ ఏర్పడుతున్నందుకు ఇతర రాష్ట్రాల పొగాకు రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

వివిధ అంశాలపై చర్చలు జరిపేందుకు మహాసభను ఉపసంఘాలుగా ఏర్పాటు చేశారు. పొగాకు, జనుము రైతుల సమస్యలపై చర్చలు జరిపేందుకు ఏర్పాటయిన ఉప సంఘానికి శ్రీ టి. సీతారామయ్యను అధ్యక్షుడిగా నియమించారు. చెరకు, ప్రత్తి రైతుల సమస్యలను మిగిలిన ఉప సంఘాలు చర్చిస్తాయి. ఆయా అధ్యక్షోపన్యాసంలో శ్రీ సీతారామయ్య చేసిన సూచనలను దిగిన సభ్యులు ఆమోదించారు.

వ్యాపారస్థులు చెరకు రైతులను చెల్లిస్తున్నట్టుగానే లాభాలలో కొంత భాగాన్ని పొగాకు రైతులకు కూడా చెల్లించాలనియని సూచించారు. దురదృష్టవశాత్తు అంశాలను పొగాకు రైతులకు వర్తింపజేయడం ఇదివరకే అయిన కోరారు. వ్యాపారులు అమలు పరుస్తున్న పద్ధతిని వివరాన్ని అనగా తీసుకొన్న వ్యాపారస్థులు రైతులకు ఆలస్యంగా చెల్లిస్తున్నారని ఆయన అన్నారు.

పొగాకు పరిశ్రమలో పొగాకుతో, ఇంకా ఇతర పట్టుబట్టలను ఆమదనీకం చెయ్యడానికై యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి అనుమతించాలని శ్రీ సీతారామయ్య కోరారు.

ఇంకా ఆయన దేశీన సూచనలలో ఉత్పత్తి లక్ష్యాలను రోస్టింగ్ చేయడం, ఎగుమతి బ్యాలేలో మార్పులు, ప్రస్తుతం వున్న పొగాకు బుక్కు, ఎగుమతి, మార్కెటింగ్ విషయాలలో మార్పులు మొదలైనవి వున్నాయి.

"రాముండికి సీత ఏమవుతుంది?"

"రాముండికి సీత ఏమవుతుంది" అనే శీర్షికతో శ్రీ ఆంధ్ర ప్రాష్ట్రస్థ వ్యాసాలు గురించి ఇష్టలేనుడుంది శ్రీ బుద్ధారావు వ్రాసిన లేఖలో అది యుక్తతరంగా చెయ్యగలదు మా పుస్తకాలని కలతపడడం అసమంజసంగా కనిపిస్తుంది. దీనికి కారణం శ్రీ ఆంధ్ర ప్రాష్ట్రస్థపై పరిశోధన వ్యాసాలు కావడమే. ఇది సంప్రదాయ సంబంధమైన అంశం కాబట్టి దీన్ని పల్లెలలో వున్న "భక్తి" భావానికి చెయ్యవలసి చేయడం అసంభవం. ఇంతేకాదు. సాహిత్య ప్రయోజనం ఈ రకంగలో వున్నది. శ్రీ ఆంధ్ర వ్యాసాలు "విమర్శలు" కానేకావు. ప్రసంగంలో ఎన్ని రామాయణాలు వున్నాయో వాటిలో సీతారాములను ఎలా చిత్రించారు—ఇట్టి అంశాలను వెలుగులోకి తీసుకుపోవడమే ఈ వ్యాసాల లక్ష్యం. కనుక కలతపడడం కంటె ఈ వ్యాసాలలో రామాయణలెన్నైనా వుంటే సహేతుకంగా చేర్చుకుంటే బాగుంటుంది.

—వి.ఎస్. అవధాని, విజయవాడ

* * *

అదేప్రకారం "రాముండికి సీత ఏమవుతుంది" అనే "వ్యాసంపై 7-1-76న ఇష్టలేనుడుంది శ్రీ బుద్ధారావు వంటి అభిప్రాయాన్ని చదివాను. వారు ఎందుకలా అభిప్రాయపడుతున్నారో అర్థంకావడం లేదు.

ఈ వ్యాసంవల్ల పిల్లలకు ఏమీ హానిలేదు సరికదా వారిలో విమర్శనాత్మకమైన శక్తి పెరుగుతుంది. ఆంధ్రగారిని, వారి వ్యాసాలను ప్రచురిస్తున్న పుస్తకాలను అభినందిస్తున్నాను.

కె.ప్రకాంతరావుపూర్, టి. వెంకట అప్పారావు, విజయవాడ

ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం రద్దు

కాసనసభ్యులిలో ప్రాంతీయ ప్రాతినిధ్యం లేని పక్షాలు ప్రాంతీయత్వం కోసం ప్రాటుపడుతుండగా, వున్న ఉపాధ్యాయ ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని రద్దు చేయబూనడం అనౌచిత్యం. ప్రాథమికోపాధ్యాయులకు కూడా ప్రతినిధులను ఎన్నుకునే హక్కును కల్పించాలి.

ప్రభుత్వోద్యోగుల సంక్షేమానికి అనేక పథకాలను రూపొందిస్తున్న ప్రస్తుత మంత్రి వర్గం ఉదాత్తతతో పునరాలోచించి సంబంధిత నిర్మాతలయిన ఉపాధ్యాయులకోసానికి అవకాశం గాన్ని కలిగించవలసి. శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులను కొనసాగించనీయ పరిచని కోరుతున్నాను.

కె.శివరాం, గిద్దలూరు, ప్రకాశం జిల్లా

చిత్రసీమ

'త్రిభాషా తారా'

"జరుగుతున్న కథ— తెలుగులో నేను నటిస్తున్న మూడవ చిత్రం. ఇప్పుడు మరో రెండు చిత్రాలు అంగీకరించాను. విచిత్రమేమిటంటే — ఒక చిత్రానికి, మరో చిత్రానికి ఏ మాత్రం సంబంధం లేనివి నా పాత్ర పోషణ. అంటే వైవిధ్య

"జరుగుతున్నకథ" లో సుమిత్ర

మున్న పాత్రలు లభించాయి !" అన్నది వర్తమాన తార సుమిత్ర, ఇటీవల నాతో మాట్లాడుతూ.

"పల్లవి తల్లి" చిత్రం ద్వారా కథానాయికగా పరిచయమైన సుమిత్ర స్వతహాగా మలయాళీ అమ్మాయి అయినప్పటికీ, తెలుగు ఎంతో శుద్ధంగా మాట్లాడుతుంది. సుమిత్ర తెలుగు, తమిళ, మలయాళ భాషా చిత్రాలలో నటించి "త్రిభాషాతార"గా మంచి పేరు తెచ్చుకున్నది. తమిళంలో సుమిత్ర నాయికగా నటించిన "అవళం వెన్ తానా" చిత్రం అఖండ విజయం సాధించింది. ప్రస్తుతం సుమిత్ర నటించిన "నిజం నిద్రపోదు" "జరుగుతున్నకథ" చిత్రాలనిర్మాణం పూర్తయి విడుదలకు తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి.

అరవైఏడు వంటి శ్రీ జీవితాన్ని, అతి కష్టం వచ్చిగని కన్నా వయసును కాదూంద కారులు కలిగిస్తే, పాపం కనుమరుగైపోర్యానికి న్యాయం ఎప్పుడూ ఈ ఇతివృత్తం ఆధారంగా పూర్తి అవుట్‌డోర్‌లో పెంగుమాంటా మూవీస్ వారు నిర్మించిన "జరుగుతున్న కథ" చిత్రంలో చంద్రమోహన్, దేవదాస్, సారథి, సుధీర్, సాక్షి రంగారావు, రావు గోపాలరావు, భాను ప్రకాష్, సుమిత్ర, కె. విజయ, హేమా చౌదరి, శాంతాదేవి, విజయలక్ష్మి ప్రధాన పాత్రలు ధరించారు.

ఆర్. వి. ఎస్. రామస్వామి మాటలు, సత్యం సంగీతం, కె. ఎస్. మణి ఛాయాగ్రహణం, నరసింహారావు కూర్పు నిర్వహించిన ఈ చిత్రానికి దర్శకుడు-జి. శేషగిరి, నిర్మాత పెంగా రెడ్డి.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

వార్తలలోని వ్యక్తి

నేపాల్ ప్రధాని

డాక్టర్ తులసిగిరి

నేపాల్‌లో రాజకీయ పరిణామాలు చాలా విచిత్రంగా, ఆకస్మికంగా జరుగుతాయి. కొలువుల జీవితం, అధికార జీవితం మధ్య అర్హుడి రాజకీయవేత్తలు తరచుగా మారుతూ వుంటారు. వి.పి. కోయిలారా, డాక్టర్ కె.బి. సింగ్, కీర్తినిధి విష్ణు, సూర్యబహదూర్ థాపాల విషయంలో ఇంతే జరిగింది.

మొన్న ఇండియాపర్యటన నేపాల్ ప్రధాని డాక్టర్ తులసిగిరి విషయంలోకూడా ఇంతే జరిగింది. ఆయనబయట్టు నేపాల్ ప్రధాని. ఆ తరువాత రాజీనామా ప్రకటించినందువల్ల, కొలువులు దెచ్చారు. ఇప్పుడు ఆయన తిర





హైదరాబాదులో రాష్ట్ర హరిజన మహాసభల సందర్భంగా నిర్మించిన ద్వారాలు

బలహీనవర్గాలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణలు

గ్రామాలలో హరిజనులకు గృహనిర్మాణంలో సహాయం

హైదరాబాద్ సభలో శ్రీ రఘురామయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— గ్రామీణ ప్రాంతాలలో హరిజనులకు గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తూనే సహాయం అందజేయడానికి ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని కేంద్రం రాష్ట్రాలను కోరిందని, ఆంధ్రప్రదేశ్ అట్టి సంస్థను ఏర్పాటు చేయగలదని ఆశాభిస్తున్నామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

నేటిరాత్రి హరిజన మహాసభ సాంస్కృతిక కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, పట్టణాలలోని అన్ని వర్గాలవారి గృహనిర్మాణానికి "హడ్కో" సంస్థపున్నట్లే, అదే ప్రాతిపదికపై హరిజనులకు గృహ నిర్మాణానికి సంస్థను ఏర్పాటు చేయడం సమంజసమని ఆయన అన్నారు.

అట్టి సంస్థ హరిజనుల ఇళ్ళ నిర్మాణానికి ఋణ సహాయం అందజేయాలని ఆయన చెప్పారు.

తన సూచనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హరిజనులు సక్రమంగా వుండాలని ఆయన పిల్పునిచ్చారు.

హరిజన మహాసభను పెద్దఎత్తున నిర్వహిస్తున్నందుకు శ్రీ రఘురామయ్య ముఖ్యమంత్రిని ప్రశంసించారు.

వీహెచ్ గవర్నర్ శ్రీ భండారి ప్రసంగిస్తూ, గిరిజనులకు రూపొందించిన ఉపప్రణాళికపై చెప్పారు కులాల అభివృద్ధికి కూడా ఉపప్రణాళిక రచించాలని సూచించారు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజేశ్వర్ యాదవ్ కూడా ప్రసంగించారు.

బంగ్లాదేశ్‌లో తుపాను

50 మంది దుర్మరణం

ఢాకా, ఏప్రిల్ 11—నిన్న సాయంత్రం బంగ్లాదేశ్‌లోని మూడు జిల్లాలలో సంభవించిన తీవ్రమైన తుపాను ఫలితంగా 50 మంది మరణించారు. 1000 మందికి పైగా గాయపడ్డారు.

ఏరీడ్‌పూర్ జిల్లాలో ఈ తుపానువల్ల ఎక్కువ నష్టం జరిగినట్లు తెలిసింది. ఈ జిల్లాలోని మృతుల సంఖ్య 30 మేరకు ఉన్నదని అధికారవర్గాలు చెప్పుకొన్నాయి.

ప్రజల జీవన సితిని చక్కదిద్దే కృషి

సటీనటులు కాలూనాలని శ్రీ శివాజీ గణేశన్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11—నేనుప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలయి, దానిని ప్రజలం చేయడానికి నటీనటులు కృషిచేయాలని ప్రముఖ తమిళ నటి నటుడు పద్మశ్రీ శివాజీగణేశన్ నేడు విజ్ఞప్తి చేశారు.

స్థానిక ట్రైడెన్ లాడ్జ్‌లో ఆయన ప్రసంగిస్తూ, విజయవాడలో, మద్రాసులో మరే పట్టణంలోనైనా నా ముద్రితవాడలు తనిపిస్తాయని, వాటిని బాగుచేసి, వారి జీవితాలను సుఖమయంచేయడం, ప్రజలకు సేవచేయడం పట్ల ఏ వ్యక్తిలో వున్నవారయినా తమ దృష్టిని కేంద్రీకరించాలని కోరారు. నటీనటులు ప్రజలకు మార్గదర్శకం కావాలని ఆయన అన్నారు.

తమిళనాడు కాంగ్రెసు రాజకీయాలలో ప్రముఖపాత్ర నిర్వహించే శ్రీ శివాజీ గణేశన్, ఆర్కాడ్ కామరాజ్ మరణానంతరం తిరుగు కాంగ్రెసులో చేరినట్లు ఆయన పరిస్థితులను వేర్కొన్నారు సినిమా నటులు తమిళనాడు రాజకీయాలలో విశ్వ హిస్తున్న పాత్రను ఆయన ప్రస్తావించారు. ప్రేమల ఉద్యోగాలు కల్పించడం, కనుక ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఇదొక రంగం, రోజువారీ సమస్యలే తమ ఆలోచన అని ఆయన అంటూ, తమపుట్టిన పూమిని గౌరవపరిచినట్లు ప్రెస్ట్రలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

నటుడు శ్రీ టుర్లపాటి బుచ్చిబాబు అధ్యక్షత వహించారు. జస్టిస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జి. ఉపేంద్రబాబు, జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ వి. విశ్వేశ్వర్ రావు వేదికపై ఆసీనులయ్యారు. ప్రెస్ట్రలో ఉపాధ్యక్షులు శ్రీ కూని గోపాలకృష్ణ రాయల స్వాగతం పలికారు. శ్రీ టి. వరదరాజన్ సంఘకార్యదర్శి చేశారు. ప్రముఖ నర్తకులు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు, అధ్యక్షత వహించారు.

విజయవాడలో 'సోగ్గాడు' చిత్రం నూరునాళ్ల పండుగ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11—"సోగ్గాడు" చిత్రం 19 కేంద్రాలలో పందరోజులు ఆడిన సందర్భంగా నేటి సాయంత్రం ఇక్కడి మునిసిపల్ స్టేడియంలోని ఆరు బయలు రంగస్థలంలో చేలాది ప్రజానీకం సమక్షంలో సూపరాళ్ళ పండుగ చేయగా సినిమా నటులు తమిళనాడు రాజకీయాలలో విశ్వ హిస్తున్న పాత్రను ఆయన ప్రస్తావించారు. ప్రేమల ఉద్యోగాలు కల్పించడం, కనుక ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఇదొక రంగం, రోజువారీ సమస్యలే తమ ఆలోచన అని ఆయన అంటూ, తమపుట్టిన పూమిని గౌరవపరిచినట్లు ప్రెస్ట్రలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

నటుడు శ్రీ టుర్లపాటి బుచ్చిబాబు అధ్యక్షత వహించారు. జస్టిస్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జి. ఉపేంద్రబాబు, జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ వి. విశ్వేశ్వర్ రావు వేదికపై ఆసీనులయ్యారు. ప్రెస్ట్రలో ఉపాధ్యక్షులు శ్రీ కూని గోపాలకృష్ణ రాయల స్వాగతం పలికారు. శ్రీ టి. వరదరాజన్ సంఘకార్యదర్శి చేశారు. ప్రముఖ నర్తకులు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు, అధ్యక్షత వహించారు.

ఇదివరకే చెప్పినట్లు సోగ్గాడు చిత్రాన్ని ప్రదర్శించిన థియేటర్ వారికి, డిస్ట్రిబ్యూటర్లకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నిర్మాత తరపున మెమెంటోలు అందజేశారు. థియేటర్‌లవారు అందజేసిన బహుమతులను ఆమె, నిర్మాత రామానాయుడుకి ఇచ్చారు. సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత శ్రీ రామానాయుడును మనంగా సత్కరించారు.

శ్రీ రామానాయుడు ప్రసంగిస్తూ, చిత్రం విజయవంతమయితే పచ్చే ధనం లోను, ఆనందంలోను ఎంతలో పాలు పంచుకుంటున్నారు. సహకారులయిన ప్రతి రూపాయలో నిర్మాతకు 24 పైసలు మాత్రం వస్తుందని, అయితే ఆనందం మాత్రం అందరం సమానంగా పంచుకుంటామని అన్నారు. చూపరులందాలను చెళ్ళుమంటా అంధ్ర గ్రామ సీమలలోనే చిత్రీకరించిన "సోగ్గాడు" ఘనవిజయంలో సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సోగ్గాడు చిత్ర నాయకుడు శ్రీ శోభన్ బాబు మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాత్ర తమకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైన దన్నారు. ఏ చిత్రమైనా విజయం సాధించినపుడే నటీనటులకు, సాంకేతిక నిపుణులకూ పేరు వస్తుందని, ఎంత గొప్పగా ప్రయత్నించినప్పటికీ విజయం పొందని చిత్రాలలో అటువంటి కళ్ళారాదనిఅన్నారు. శివాజీ గణేశన్‌కు, కృష్ణకు బాపయ్యకు, నిర్మాత రామానాయుడుకు, సహకరించిన వీరింద్ కరపుకు శ్రీ కృష్ణకు, తండ్రిగారికి రామరావుకు, ఈ చిత్రంలోని సోగ్గాడు పాత్రకు ప్రేరణ అయిన తమ బాబాయి కోడలమ్మకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

నాయిక జయచిత్ర మాట్లాడుతూ, తెలుగులో తమ తొలిచిత్రమైన సోగ్గాడు 100 రోజులు ప్రదర్శింపబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు. నిర్మాత శ్రీ రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

హాస్యనటుడు శ్రీ అల్లు రామలింగయ్య సహనటీనటులను, సాంకేతిక నిపుణులను అభినందించి, వ్యాపారం గ్యారంటీలేని చిత్ర పరిశ్రమలో కూడా నిర్మాత శ్రీరామానాయుడు గ్యారంటీ కల్పించారని ప్రస్తుతించారు. కార్యక్రమం ఉపశీర్షిక "నారాయణమ్మ" పాట పాడి ప్రేక్షకులను అలరించారు. తమళ, తెలుగు హాస్యనటులు పాల్గొన్న హాస్యోక్తులతో ప్రేక్షకులను కడుపుబ్బవ్వు నవ్వించారు. నటుడు భానుమతి, దర్శకుడు బాపయ్యకూడా ప్రసంగించారు.

కుమారి జయమాలిని, శ్రీ [illegible] మధ్యలో [illegible] 70 [illegible]

హరిజన మహాసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 11—హరిజనులకు, ఇతర బలహీన వర్గాల వారికి కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా నిషేధించడానికై ప్రత్యేకచట్టాన్ని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

రాష్ట్ర హరిజన మహాసభలలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం వెల్లడించారు. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించడానికి చట్టబద్ధమైన ఏర్పాటు ఉన్నదని, హరిజనులు, ఇతర బలహీన వర్గాలవారి విషయంలో కూడా ఇటువంటి రక్షణనే కల్పించడానికి ప్రభుత్వం సంకల్పించిందని ఆయన అన్నారు.

హార్టీ నెలాఖరువరకు 435 వేలమంది హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వడం జరిగిందని, వచ్చే మార్చి నెలాఖరుకు హరిజనులలో 90 శాతం మందికి ఇళ్ళస్థలాలు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు.

హరిజనులు కుటుంబ నియంత్రణను పాటించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు, అవసరమైతే శాసనం ద్వారా దానిని అమలుపరచడం జరుగుతుందని అన్నారు.

1976–77లో హరిజనులకోసం అదనంగా 50 లక్షల రూపాయలు ఖర్చుచేసే కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నట్టు శ్రీ వెంగళరావు చెబుతూ, వాటి వివరాలను ప్రకటించారు.

"షెడ్యూలు కులాల విద్యార్థులకు ఇపుడు మూడు సంవత్సరాల మాత్రమే ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఇస్తున్నాం. అవి ఈ సంవత్సరం నుంచి అందరికీ ఇవ్వడం జరుగుతుంది. దానికిగాను 18 లక్షల రూపాయలు అదనంగా ఖర్చులవుతుంది. పోస్టుమెట్రిక్ కాలేజీలకు అనుబంధంగావున్న హాస్టళ్ళలో వుండే వారికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు చదివే విద్యార్థులకు కూడా ఇవి వర్తిస్తుంది. దీనిక్రింద ఎనిమిది లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది.

షెడ్యూలు కులాల విద్యార్థులందరికీ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఇవ్వడం జరుగుతుంది. దానికి 18 లక్షల 61 వేల రూపాయలు ఖర్చవుతుంది.

షెడ్యూలు కులాల అభ్యర్థులకు నియమించడం కోసం స్పెషల్ రిక్రూట్‌మెంట్ జరుగుతుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు.

రిక్రూట్‌మెంటే హరిజనులకు ఈ ఏడాది లక్షమందికి రిజిలు ఇవ్వడం జరుగుతుందని, దానికోసం కోటి రూపాయలు ఖర్చు కాగలవని ఆయన చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— "మన సమాజంలో అట్టడుగున పడివున్న వారికి క్రమంగా సాంఘిక, ఆర్థిక కార్యక్రమాలు అమలు జరపడం ద్వారా ఎంత ముందుకు తీసుకుపోతామో, చూపరంగా కూడా అంత ముందుకుతీసుకుపోవడంకైనదేశ సాధాగ్యం అదారపడి వుంటుం"దని కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర హరిజన మహాసభలు ప్రారంభోత్సవం చేస్తూ నేటి సాయంత్రం అన్నారు.

"అయితే కార్యక్రమాలపై ఇంత ఖర్చు పెట్టామనీ, అంత ఖర్చుపెట్టామనీ అంటూ అంకెలు చూపించినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. మనం ఎవరికోసమైతే ఈ కార్యక్రమాలను ఉద్దేశించామో వారికే వాటి ప్రయోజనాలు సరిగా అందేటట్టు చూడవలసిన భారత్వత కూడా ప్రభుత్వంపై వున్నది" అని ఆయన హెచ్చరించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షోపన్యాసంచేస్తూ, హరిజనుల సంక్షేమంకోసం 1976–77 సంవత్సరంలో బడ్జెట్‌లో కేటాయించిన నాలుగు కాదు రా ఆదనంగా 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నట్టి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోపన్యాసంచేస్తూ, ప్రధానిఇరవైసూత్రాలపథకం "సంఘంలో అట్టడుగునపడివున్న వారికి వరప్రసాదం" మన వర్తిస్తూ, దాన్ని సమర్థంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఈ పథకాలకు అమలు జరపడం మొదలే ఈ పథకాలకు ఆదారపడి వున్నదని అన్నారు.

హరిజనులు ఐ.ఎ.ఎస్, ఐ. పి. ఎస్. పరీక్షలలో హర్షోద్దాదికి తగిన శిక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, దానికయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన అన్నారు.

హరిజనుల అభ్యున్నతి గురించి మొట్టమొదటిసారిగా గాంధీజీ సమాజం దృష్టికి తెచ్చారని, అప్పటినుంచి హరిజనోద్ధరణం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తూనే వున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

స్వతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగ చట్టంలో దీనికోసం ప్రత్యేక రక్షణలు కల్పించడం జరిగింది. అప్పటినుంచి హరిజన సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అయిందని చెబుతూ, మొదటి నాలుగు ప్రణాళికలలో వారికై హెచ్చు మొత్తం ఖర్చుపెట్టడం జరిగిందని ఆయన అన్నారు.

అయితే, సాంఘికంగా, ఆర్థికంగా హరిజనులను ముందుకుతీసుకుపోయే కార్యక్రమాలతోపాటు హరిజనులలో మానా ఒక విధమైన "బానిసమనస్తత్వం" రావాలని శ్రీ రెడ్డి చెప్పారు.

"దేశంలోని మిగిత ప్రజలందరి మాదిరి నాకే నేను కూడా సమాజంలోని సభ్యుడిని" అనే భావం హరిజనులలో రావాలని ఆయన అన్నారు.

అస్పృశ్యతను పద్ధతుపరమైన నేరంగా జరిగిపోతే, అందుకనుగుణంగా ఆలోచనలకు పైకి యువతను విధిస్తూ పట్టాన్ని నవ

[illegible] జి.వి. సుబ్బారావు, సంగీత [illegible] శ్రీ కె.వి. సుబ్బారావు, [illegible] ప్రకాశ్, ఇతర సాంకేతిక [illegible] మోహనరావు, గోపరాజు, నారాయణస్వామి, స్వామినాథన్, బద్లినటి సంస్థ ఎన్. వి. కె. లక్ష్మి, తరపున రాంబాబు ఉత్సవంలో పాల్గొని సమయంలోను స్పీకరించారు.

రాయిర శ్రీ కాసం జీవరావు, శ్రీ టుర్లపాటి బుచ్చిబాబు సన్మాన పత్రాలను చదివారు.

నవరుగా విలింద్ తరపున శ్రీ కాట్రగడ్డి వరదయ్య స్వాగతం పలికి, కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ ప్రభాకర్ మరాల మాలలు వేశారు. విశాలమైన లవలిలో పేరుకలను ఏర్పాటు చేసి, దినత్ ప్రదేశం కల్పించడంతోపాటు తమ అభిమాన నటీనటులను దేశాలనుండి ప్రజలు చూసే అవకాశం కల్పించారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అదేవిధంగా హరిజన సంక్షేమంకోసం కొన్ని కార్యక్రమాలను చేపట్టి, అమలుచేయగలిగినప్పుడే, హరిజనులకు సాంఘికంగా, ఆర్థికంగా, మానసికంగా పోరాడినట్టు కాగలదని, హరిజనాభ్యుదయం, జాతీయ సమైక్యతలో ఒక ముఖ్యభాగమని ఆయన అన్నారు.

సమాజంలో సమగ్రత, ఐక్యత లేక పోతే, దేశసమైక్యతకుసమగ్రతప్రమాదం చేకూరుతుందని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు హరిజన సంక్షేమం కోసం హాస్టళ్ళు మొదలైన వాటికోసం ప్రణాళికేతరంగా ఎంతగానో ఖర్చుపెడుతున్నాయని, కాని ప్రణాళికపరంగా వారి మీద ఎంత ఖర్చు పెట్టడం జరుగుతున్నదని అందువల్ల వారికి ఎంత ప్రయోజనం చేకూరుతున్నదనేది ఎప్పటికప్పుడు బేరీజు చేసుకోవాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి సలహా చెప్పారు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం నిర్వహించిన 140 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నది.

అయితే సమాజంలో పేదవారి పిల్లలు ముఖ్యంగా అట్టడుగున పడివున్న హరిజనుల పిల్లల్లో ఎంతమంది చదువుకుంటున్నారు. ఎంతమంది పాఠశాలలకు పోతున్నారు? అనేది జాగ్రత్తగా పరిశీలించాల్సిన విషయమని, గ్రామస్థాయి వరకు ఈ పరిశీలన జరగాలని ఆయన అన్నారు.

అదే విధంగా హరిజనులకిచ్చిన భూమిని ఎంతమంది సద్వినియోగం చేసుకుంటున్నారన్న అంశాన్ని కూడా పరిశీలించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వం అనేక విధాలుగా ఖర్చుపెడుతున్నప్పటికీ అది హరిజనులకు అందక పోతే లాభంలేదని, అందువల్ల ఈఅంశంపై ప్రభుత్వం సమీక్ష శ్రద్ధ వహించాలని ఆయన హెచ్చరించారు.

కుం. మహాలక్ష్మి సంబంధించిన భేరీదానం రాలిగోయి, రాష్ట్రాలకు సమర్పించిన సహకారాలు సంబంధించిన వివరాలను కేంద్ర గ్రామ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.

గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రసంగిస్తూ, హరిజనులు తమలోను, తమ పిల్లల పరిస్థితులలోను విశ్వాసం పెంచుకోవాలని అన్నారు.

వారు న్యూనత భావాన్ని విడనాడి, సమాజంలో ఇతరులతో సమానమని భావించుకోవాలని శ్రీ సుఖాడియా అన్నారు.

హోంశాఖ సహాయ మంత్రి శ్రీ దాత్లు శ్రీరామమూర్తి స్వాగతం పలుకుతూ, హరిజనులకు ఈ రోజు చరిత్రాత్మకమైన రోజని అన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇదువంటి మహాసభ జరగడం ఇదే ప్రథమమని అన్నారు.

వీహెచ్ గవర్నరు శ్రీ ఆర్. డి. భండారి, కేంద్ర మంత్రులు శ్రీ కె. రఘురామయ్య, బోదరి రాంసేవక్, జి. వెంకటస్వామి, రాష్ట్రమంత్రులు వేదికపై ఆసీనులయ్యారు.

వేదికను శ్రీ కె. శేషగిరి, తదితరులు తీసిన చిత్రాలతో అలంకరించారు.

సంగీతం పట్లు గాడిద మక్కువ

రామపూడు, ఏప్రిల్ 11— ట్రాన్సిస్టర్‌ను ఎప్పుడూ మోగిస్తూ వుంటాడు ఎందుకని తనను అడిగిన మంత్రికి ఒక కుమ్మరి అది తేకపోతే, గాడిద తిరగడం మాని వేస్తుందని సమాధానం చెప్పాడు.

ఉత్తరప్రదేశ్ గ్రామాభ్యుదయ శాఖ మంత్రి శ్రీ రామ్‌జీలాల్ సహాయక్ ఈ విధంగాన్ని ప్రత్యక్షంగా తెలుపుతున్నారు. తన మాటను నిరూపించడానికి కుమ్మరి ట్రాన్సిస్టర్‌ను అమ్మివేయగానే గాడిద తిరగడం మాని వేసింది. ఆ కుమ్మరి తన ట్రాన్సిస్టర్‌కు మరల స్విచ్ ఆన్‌చేసి పాటలు వినిపించేటట్టు చేయగానే గాడిద తిరిగి పనిచేయటం ప్రారంభించింది.

శ్రీ సహాయక్ మొన్న ఇక్కడి పంచాయతీల సమావేశంలో ప్రసంగిస్తూ తన స్నేహితుల అనుభవాన్ని వివరించారు. గాడిదలు సంగీతం సంగీతాన్ని అభిమానిస్తున్నవని ఆయన తెలియజేశారు.

యు. పి. లో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

అలహాబాద్, ఏప్రిల్ 11— సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ గంగాప్రసాద్, నలుగురు రాష్ట్ర మాజీ మంత్రులు ఏడు వేల మంది కార్యకర్తలలోనూ తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కాసనిబల్లారు శ్రీ శివప్రసాదాగుప్త కూడా ఇలా చేసిన వారిలో వున్నారు.

ఇక్కడి జరిగిన ఉపయ కాంగ్రెస్ కార్యక్రమ వీడ్కోలు సమావేశానికి ముఖ్య మంత్రులు శ్రీ హేమవతీనందన్ బహుగుణ, శ్రీ యు. పి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారాయణ్ దత్ తివారీ, కేంద్ర మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి, యు. పి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. డి. తివారి సానిధ్య స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ మదన రాజేంద్ర, బహుగుణ పాయి కూడా హాజరయ్యారు.

వరంగల్ మంచినీటి పథకానికి సాంకేతిక అనుమతి

సంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 — 6.10 కోట్ల ఖర్చుతో తలపెట్టిన వరంగల్ మంచినీటి సరఫరా పథకానికి కేంద్ర ప్రణాళిక శాఖకు చెందిన సంస్థ సాంకేతిక సంస్థ సాంకేతిక అనుమతి ఇచ్చింది.

ఎంజాబ్, హర్యానా రాష్ట్రాలలో 1.41 కోట్ల ఖర్చుతో తలపెట్టిన మరి రెండు పథకాలకు కూడా ఈ సంస్థ సాంకేతికానుమతి నిచ్చింది.

జాతీయ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల క్రింద ఈ పథకాలకు ఈ అనుమతి లభించింది.

"దేశ ఆర్థిక రంగంలో వ్యవస్థాత్మకపు మార్పులు"

నూతన ఆర్థిక పథకం లక్ష్యమని రాష్ట్రపతి ఉద్ఘాటన

బెంగుళూరు, ఏప్రిల్ 11— ఆర్థిక రంగంలో వ్యవస్థాత్మకమైన మార్పులు తీసుకురావడమే 20 అంశాల కార్యక్రమం లక్ష్యమని రాష్ట్రపతి వి.వి.గిరి అభిప్రాయపడ్డారు.

నగరం శివార్లలోని దాసరహళ్లి వద్ద కోటి రూపాయల ఖర్చుతో నెలకొల్పిన "సాంకేతిక, ఆర్థిక మార్పుల సంస్థ"ను ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఆర్థిక రంగంలో వ్యవస్థాత్మకమైన మార్పులవల్ల ప్రజానీకానికి సానుకూల ఫలితాలు ఉత్పన్నమవుతాయని రాష్ట్రపతి ధృవపరిచారు. అత్యధికుల స్థితిగతులు సాధించిన విజయాలను నిష్పక్షం చేయవలసిన అవసరత వుందని ఆయన అన్నారు.

ఈ లక్ష్యసాధనలో ఆర్థిక సంబంధమైన సంస్థలు ప్రముఖ పాత్ర వహించాలన్నారు.

ఈ సంస్థ ఉపన్యాసకులు, ప్రముఖ ఆర్థికవేత్త, మాజీమంత్రి త్యాగరాజ వి.కె. ఆర్. వి. రావు.

అత్యధిక స్థితి పరిణామాలు ప్రశంగిస్తూ ప్రాథమ్యతలు, అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు పని చేస్తున్నారని శ్రీ అహ్మద్ అన్నారు.

ఉపన్యాసం, పరిశీలనలు, పనిలో నిర్మాణాత్మక దృక్పథం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాటకకళల అభివృద్ధికి తెలుగువారి దోహదం

హైదరాబాద్ సదస్సులో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 11 — ఆర్కిడ్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని శిలావేదిక నగర్‌లో జరుగుతున్న తెలుగు సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా ఇటీవల జరిగిన "రంగస్థల కళల"పై సదస్సులో నాటక కళ అభివృద్ధి కృషిలో ప్రధానాత్మక నాటక సమాజాల పాత్రను పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాలస్వామి, శ్రీయుతులు వి. విశ్వనాథం, తీరా చిత్రాలు, కె. వెంకటేశ్వరరావు, ఎల్. కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగిస్తూ, ఆధునికతకు విశాల దృక్పథానికి, భావకళల అభివృద్ధికి తెలుగువారు చేసినట్టుగా ఉద్ఘాటించారు.

వాయిదాల పద్ధతిపై టెలివిజన్ సెట్లు అమ్మకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11— వాయిదాల పద్ధతిలో అమ్మే సౌకర్యాన్ని కల్పిస్తూ, టెలివిజన్ సెట్ల అమ్మకంలో కొత్త పథకాన్ని హైదరాబాద్ కేంద్రీయ ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రవేశపెట్టింది.

సంస్థ రాష్ట్రపతి వర్ధంతోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో గోష్టిలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. ఎస్. రావు ఈ సంగతి వెల్లడించారు.

ఇందులో సంబంధించి నేరేడ్ మార్కెట్‌లో సంస్థ ఒక బ్యాంకాన్ని తెరవబోతున్నట్టు కూడా శ్రీ రావు తెలియజేశారు.

ఈ పథకం క్రింద టెలివిజన్ సెట్ కొనే వ్యక్తి మొదట అయిదు వందల రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ఆ తరువాత నెలకు 150రూపాయల వంతున రెండు నెలల పరకు చెల్లించాలి.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత టెలివిజన్‌పై ధరలను 200 రూపాయల మేరకు తగ్గించారు. అంతకు ముందు దాని ధరలు 3,480 రూపాయలు వుండేవి.

మార్కెట్లో టెలివిజన్ సెట్లు 160 రకాల్లో ధరలు 2,000 నుండి 5,000 వరకు వున్నాయని సంస్థ ప్రకటించింది. ఇవి ఎప్పుడూ అందుబాటులో వుండేలా చేయడం జరుగుతున్నదని కూడా శ్రీ రావు పేర్కొన్నారు.

హరిజనవ: హాసభలసందర్భంగా బ్రహ్మాండమైన ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11—రాష్ట్ర హరిజన మహాసభల సందర్భంగా, నేటి సాయంత్రం నాలుగున్నర గంటలకు చరిత్రాత్మకమైన చార్మినార్ నుంచి సంజీవయ్య పార్క్ వరకు ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నాయకత్వంలో హరిజనుల ఊరేగింపు బ్రహ్మాండంగా జరిగింది.

ఏ సుగుణ, బాటిపెనుకగా ఉంటాయి. బాటి పెనుక లక్ష్మీకళ దళం ముందు సరుసగా, పూలతో అలంకరించిన బాపులని జీపులో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొట్టం శ్రీరాములు, పర్యాటక శాఖ మంత్రి శ్రీ టి. మునిస్వామి, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మహేంద్రనాథ్, పలువురు హరిజన శాసనసభ్యులు, హరిజన నాయకులు ఆకర్షణగా ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

నాయకుల జీపుల వెనుక సుమారు రెండు వందల లారీలలో క్రిక్కిరిసిన జనంతో ఊరేగింపు సాగింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావుల నేపథ్యలో ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుపట్ల హర్షం వ్యక్తంచేస్తూ నినాదాలు చేశారు.

నగర పురపాలక సంఘం, నీటి పారుదల శాఖ, వ్యవసాయ శాఖలవారి అలంకృత శకటాలు కూడా ఊరేగింపులో పాల్గొన్నాయి.

ఊరేగింపులో హాస్యనటుడు శ్రీ రాజబాబు, హరిజన నాయకులు శ్రీ వెంకటేశం, శ్రీమతి మంకమ్మ, శ్రీమతి రాజమణిదేవి, శ్రీమతి సదాలక్ష్మి మొదలైనవారు పాల్గొన్నారు.

అస్పృశ్యతను నివారించాలని, హరిజనులపై అత్యాచారాలు నిరోధించాలని కోరుతూ వ్రాసిన నినాదాల అట్టలు పట్టుకుని పలువురు ఊరేగింపులో పాల్గొన్నారు.

ఊరేగింపు మొత్తంలాహ మార్కెట్, అబిడ్స్ మీదుగా లార్డ్‌బహదూర్ స్టేడియంకు చేరుకునేసరికి రెండు గంటలు పట్టింది.

సూపర్డ్‌పురం బందిపోటు దొంగలపై పోలీసుల దాడి

ఇన్‌స్పెక్టర్‌కు కత్తిపోటు: కానిస్

భారతీయ విద్యాభవన్, గుంటూరు.

గుంటూరు కేంద్రమునందు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మెడికల్ ఎంట్రెన్స్ శిక్షణ ఆడ్మిషన్లు 19-4-1976 క్లాసులు, 23-4-76న ప్రారంభం.

వివరములకు :
సెక్రటరీ, భారతీయ విద్యాభవన్
కలెక్టర్ బంగళారోడ్, గుంటూరు-4
ఫోన్ : నెం. 21990

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనులు—రహదార్లు—భవనముల శాఖ—ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్—భద్రాచలం)

బహిరంగ వేలం ప్రకటన (మూడవ పిలుపు)
వంతెనపద్ద టోల్స్ అమ్మకము ప్రకటన 1976-77.

1976-77 సంవత్సరము అనగా 1-5-76 నుండి 31-3-77 తేదీలో అంతమగు సంవత్సరమునకు ఈ దిగువ పేర్కొనబడిన వంతెనపద్ద సుంకము వసూలు చేసుకొనుటకు హక్కును 1851 సంఖ్య భారతీయ టోల్స్ ఆక్టు 9వ సెక్షనులో సబ్ సెక్షన్ (1) ప్రకారము ఈ దిగువ పేర్కొనబడిన పట్టికలో చూపించిన ప్రదేశము నందు నిర్దేశించిన ప్రకారము బహిరంగ వేలము అసిస్టెంట్ ఇంజనీరు, రహదార్లు—భవనములు భద్రాచలం వారి కార్యాలయావరణలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు—భవనముల శాఖ భద్రాచలం వారిచే తేదీ 20-4-76 మంగళవారం ఉదయం గం. 11-00 లకు వేలము చేయబడును. ఇందుకు సంబంధించిన నిబంధనలన్నియు ఇదివరకు ఈ ఆఫీసు ద్వారా ప్రకటించిన నెంబరు A2/శబరి టోల్స్/76-77/23299 dated 25-2-76 ప్రకారము ఉండును. ఇంకను ఇతర పరతులు, నియమములు ఏమైనా, కావలసిన యెడల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు—భవనములశాఖ, భద్రాచలం వారి వద్దనుండి రుసుము రు.40-45 మైలు లెల్లించి పొందవచ్చును. ఈ పరతులు రుసుము ఏ ట్రెజరీలోనైనా "882—పి. డ్లు. 3-00 ఒ. ఆర్. పద్దునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్&బి, భద్రాచలం వారిచే జమకట్టవలయును. కార్యాలయము పనిచేయు దినములలో కార్యాలయము పనిచేయు వేళలయందు తేదీ 1-4-76 నుండి పొందవచ్చును.

షెడ్యూలు

వరుస నెంబరు	వంతెన పేరు	మోతుబరి సర్టిఫికెట్	వేలంవేయు తేదీ	ధరావత్తు సొమ్ము
1.	చింతూరువద్ద శబరి నదిపై వంతెన-మారేడుమిల్లి—చింతూరు రోడ్డు.	రు. 1-00 లక్ష	20-4-76	రు. 1000/-

ప్రభుత్వపు ప్రారంభ పాట సొమ్ము	వేలంవేయు స్థలము	వేలంవేయు అధికారి
7-90 లక్షలు	అసిస్టెంట్ ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ, భద్రాచలం వారి కార్యాలయ ఆవరణలో	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు-భవనములు భద్రాచలం

(సం.) యం. ప్రకాశరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి)

632/Advt/76/8-4-76

అమ్మకమునకు

దిగువ తెలియపర్చబడిన సెకండ్ హాండ్ మెహికల్ మరియు ఇతర స్క్రాప్ మెటీరియల్స్ అమ్మకమునకు లభించును.

[ట్రాక్టరు A. P. W. 118

పార్కర్ హెచ్. పబరిన్ మేక్, 1951 తయారీ, మెహికల్ కండిషన్ : ఉన్నది ఉన్న స్థితిలో.

II. స్క్రాప్ మెటీరియల్స్

1. నిజల్ రోప్ కటింగ్ పీసెస్
2. ఓల్డు ఇత్రీ కాన్స్
3. 200 లీటర్ల ఖాళీ డ్రమ్ములు
4. గన్నీ రాపర్ స్క్రాప్
5. ఎలక్ట్రికల్ స్క్రాప్ (కంప్రెసర్, జంగ్ ఆఫ్ కాపర్ కేబిల్సు, అల్యూమినియం వైర్లు మరియు కేబిల్సు)
6. ఆటో స్క్రాప్
7. డ్రాప్ స్క్రాప్
8. కాపర్ స్క్రాప్
9. ఐరన్ స్క్రాప్
10. అల్యూమినియం స్క్రాప్
11. లెడ్ స్క్రాప్
12. హూప్ ఐరన్
13. 20 లీటర్ల ఖాళీ పెయింటు టిన్నులు
14. 50 & 25 Kgs. కార్బయిడ్ ఖాళీ టిన్నులు
15. ఖాళీ వైర్ సిమెంటు టిన్నులు
16. అన్ని సైజులలో గ్లాస్ బాటిల్సు
17. 4" సైజుగల కంవెన్డ్ ఎలెక్ట్రికల్ ట్యూబులు
18. ఖాళీ గన్నీ సంచులు

ఆసక్తికలవారు తమ టెండర్లు వేసిన పెండర్ల ఈ నోటీసు, ప్రకటించిన తేదీనుండి పదిహేనురోజులలోగా శ్రీయం. జుల్లి అబ్బాయి, సెక్రటరీ, ది ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్, వెంకటరాయపురం, పోస్టుబాక్సు నెం. 2, తణుకు 534211 ఆంధ్రప్రదేశ్ దాఖలు చేసినట్లు పంపాలి. స్క్రాపు మరియు స్క్రాప్ మెటీరియల్స్ కార్యాలయము పని చేయుగుంటిలో మై అడ్రసులో పరిశీలించుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, రహదార్లు మరియు భవనములశాఖ, కడప సర్కిల్, కడప.

చిట్ టెండరు నోటీసు

నెం. 18/D4/75/76 తేదీ 29-3-76

క్రింద పేర్కొనిన పెండర్లు లంపసం కాంట్రాక్టు పద్ధతిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లవద్ద నుండి ఈ దిగువ కనపరచబడిన పనులకుగాను క్రింద కనపరచబడిన రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండి రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారిచే కడపలోయున్న వారి ఆఫీసులో 5-5-1976 తేదీ సాయంత్రం 3-00 గంటల వరకు తీసుకొనబడును.

పెండర్ల అదేరోజు సాయంత్రము 3 గంటల 30 నిముషములకు సూపరింటెండింగు ఇంజనీరు గాని, వారిచే నియమితులైన వారిచే గాని తెరువబడును.

3. దరావత్తు లేక గాని, అలస్యముగా గాని వచ్చిన పెండరు త్రోసివేయబడును. దరావత్తు చెకుడు సర్ ట్రెజరీ ద్వారా స్టేట్ బ్యాంకిలో "K Deposits And Advances (a) Deposits Not Bearing Interest Major Head 843 - Civil Deposits (a) Revenue Deposits (c) Security Deposits" క్రింద అందుకు సంబంధించిన రహదార్లు-భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు వచ్చునట్లు చెల్లించి చలానాను పెండరుకు జతపరచవలయును. దరావత్తు నోట్లు చెక్కు రూపములో గాని, డిపాజిట్ రూపములోగాని, తప్పనిసరి మొత్తము డిపాజిట్లుగాని పెండర్లలో జతపరచబడిన త్రోసివేయబడును.

4. పెండరర్లు వారి రేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి బదులు మొత్తము జతపరచవలెను.

5. అదాయపు పన్ను సర్టిఫికెట్లు పెండరుకు జతపరచవలెను. పెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 24-4-76 తేదీ వరకు తీసుకోబడును. అట్టి దరఖాస్తులకు పెండరు ఫారములు రహదార్లు - భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారి ఆఫీసులో 27-4-76వ తేదీ నుండి 1-5-76వ తేదీ వరకు పనిచేయు కాలములో దరఖాస్తువారుకు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనపరచిన ఫారము ఖరీదు మొత్తము "882—Cash Remittances- P.W 111—O.R. Remittances", హెడ్డుకు రోడ్లు-భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టిన చలానా పెండరు ఫారముల దరఖాస్తుతప్పక జతపరచవలెను. లేనియెడల పెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ సందర్భములో వైనను వాపసు ఇవ్వబడదు. మరియు తరువాతి పిలుపులకు పనిచేయబడదు. ఏ కారణము చేతగాని ఒక పెండరుగాని లేక అన్ని పెండర్లుగాని త్రోసివేసినచో దరహదార్లు-భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుండును. పెండరు ఫారములు పట్టి పరిశీలించు లోపు బోర్డు ద్వారా పంపబడవు.

క్రమ నెంబరు	పని పేరు	దరావత్తు సొమ్ము చలానాగాని, బ్రాండ్ డిమాండ్ డ్రాఫ్టు	దరావత్తు సొమ్ము బ్యాంకు గ్యారంటీ రూపములో	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	పెండరు ఫారము అమ్మే చివరి తేదీ	పెండరు తెరువు తేదీ	పెండరు తెరువు సమయము
1	2	3	4	5	6	7	8
1.	పూతలపట్టు — నాయుడుపేట రోడ్డు కి. మీ. 42.20 నుంచి కి. మీ. 45.00 వరకూ గల పాత రోడ్డును అభివృద్ధిపరచుట.	రు. 2170/-	రు. 2110/-	తిరుపతి	52-13	9 నెలలు	మూడవరోజు సమయము పరగును
2.	పూతలపట్టు — నాయుడుపేట రోడ్డు కి. మీ. 45.00 నుంచి కి. మీ. 48.00 వరకూ గల పాత రోడ్డును అభివృద్ధిపరచుట.	3380/-	2250/-	తిరుపతి	52-13	9 నెలలు	— డిటో —
3.	పూతలపట్టు — నాయుడుపేట రోడ్డు కి. మీ. 48.00 నుంచి కి. మీ. 49.6 వరకు గల పాత రోడ్డును అభివృద్ధి పరచుట.	1760/-	1170/-	తిరుపతి	52-13	9 నెలలు	— డిటో —
4.	కడప — సుగుమంచి పల్లె రోడ్డు కి. మీ. 82/0 నుంచి కి. మీ. 91/0 వరకూ తారువని చేయుట.	3000/-	2000/-	కడప	52-13	12 నెలలు	— డిటో —
5	యర్రగుంట్ల — ప్రొద్దుటూరు రోడ్డు కి. మీ. 0/9 నుంచి కి. మీ. 2/5 వరకూ సెమీగ్రౌటు వేసి తారు పని చేయుట.	1600/-	1000/-	కడప	52-13	9 నెలలు	— డిటో —

(సం) హెచ్. రాఘవేంద్రరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
రహదార్లు మరియు భవనములు
కడప సర్కిలు - కడప.

628/Advt/76/6-4-76

వై. వి. ఆర్. కబాడీ ట్రోఫీ
శ్రీ కృష్ణ క్లబ్ కైవసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 12— వై. వి. ఆర్. స్మారక కబాడీ ట్రోఫీని హైదరాబాదుకు చెందిన శ్రీ కృష్ణ క్లబ్ కైవసం చేసుకున్నది. యూత్ ఆఫ్ ఆంధ్ర గేమ్స్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇక్కడి మునిసిపల్ స్టేడియంలో జరిగిన అయిదు రోజుల పోటీలలో నిన్న సాయంత్రం ఆంధ్ర జట్టును 2-16 పాయింట్ల తేడాతో హైదరాబాదు జట్టు ఓడించింది.

కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి వసంత సంధానం విన్నర్స్కు, రన్నర్స్కు బహుమతులు అందజేశారు. హైదరాబాదు జట్టు సభ్యులు : వాసుదేవ్, జగదీశ్వర్, ఆలోక్, గోవిందరాజులు, సుదర్శన్ నాంది, మల్లేశం, బలరామ్, సత్యనారాయణ, రామదాసు, రన్నర్స్ ఆంధ్ర జట్టు సభ్యులు : భాస్కరరావు, రంగ, కోటేశ్వరరావు, యల్లమంద, ప్రసాద్, వెంకటేశ్వరరావు, హనుమంతరావు.

రిఫరీగా బాలకృష్ణ, అంపైర్లుగా సిద్దప్ప, సుందరరామ్, స్కోరర్గా వై. భగవాన్దాస్ వైనల్స్లో వ్యవహరించారు. నేటి ఉదయం జరిగిన పోటీలలో ఆంధ్ర జట్టు 11-8 తేడాతో ఐ.టి.ఐ. బెంగుళూరు జట్టును, హైదరాబాద్ జట్టు 25-6 తో పశ్చిమ బెంగాల్ను ఓడించి వైనల్స్కు చేరుకున్నాయి. అలాగే అదివో నాలుగు రోజులే అనుకున్నప్పటికీ పలితాలు అనుకోనివిధంగా వచ్చినందున నాకౌట్ పద్ధతి పెట్టి అయిదవరోజు కూడా పోటీగింపవలని వచ్చింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ఈ సంవత్సరం శీతాకాలంలో ఇండియాలో న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పర్యటించనున్నది. వెస్ట్ పోటీ కలకత్తాలో జరిగే అవకాశం వున్నట్టు కంట్రోల్ బోర్డ్ సన్నిహితవర్గాల వల్ల తెలుస్తున్నది.

భారతీయ వైద్య విధానాలను బోధించే కాలేజీలకు సహాయం
—కేంద్ర ఉపమంత్రి శ్రీ ఇషాక్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఏప్రిల్ 12—భారతీయ వైద్య విధానం బోధించే కాలేజీలకు ఆర్థిక సహాయంచేయడానికి భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. కె. ఎం. ఇషాక్ తెలియజేశారు.

స్థానిక ఇస్లామియా ఆరబిక్ టిబ్బి కాలేజీకి అనుబంధంగావున్న పది పడకల డాక్టర్ అబ్దుల్ హక్ యునాని ఆస్పత్రిని నిన్న ప్రారంభోత్సవం చేస్తు, దేశమంతటికి ఒకేయునాని వైద్య విధానాన్ని రూపొందించడానికి యత్నించవలసినదిగా ఆయన సూచించారు.

ఇందుకు అనుగుణంగా అదనపు నిధులు సమకూర్చడానికి ప్రభుత్వసహాయం అందగలదని ఆయన అన్నారు.

స్వతంత్ర ప్రతిపత్తిగల సెంట్రల్ కౌన్సిల్ హైదరాబాద్లో యునానికి ఒక పరిశోధన సంస్థను నెలకొల్పినట్టు శ్రీ ఇషాక్ పేర్కొన్నారు.

ఈ పరిశోధన సంస్థకు ఏడాదికి ఏడు లక్షల రూపాయల మేరకు వ్యయంకాగల దని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం యునాని వైద్యంలో రెండు బోర్డులగ్రాడ్యుయేట్ కేంద్రాలను ఆలీగఢ్ యూనివర్సిటీలోను, హైదరాబాదులో నిజామియా టిబ్బి కాలేజీలోను ఏర్పాటుచేసినట్టు ఆయన వెల్లడించారు.

ప్రయోగాత్మక ప్రాతిపదికపై యూనాని కాలేజికి చెందిన పదిమంది విద్యార్థులు ఒక బృందంగా ఒక గ్రామాన్ని దత్తతచేసుకొని ఆ గ్రామాలలో రోగ చికిత్స, నిరోధక కార్యక్రమాలను అమలుజరపాలని ఉప మంత్రి సూచించారు.

విద్యావంతులు నిరక్షరాస్యులైన దంపతులకు కుటుంబనియంత్రణ అవశ్యకత గురించి వివరించాలని ఆయన ఉద్బోధించారు.

సభకు అధ్యక్షత వహించిన రాయలసీమ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసప్ప మాట్లాడుతూ పది పడకల ఆస్పత్రిని ప్రారంభించినందుకు అంజుమాన్ మేనేజిమెంటును ప్రశంసించారు.

కర్నూలులోని దామోదరం సంజీవయ్య మెమొరియల్ హోమియోపతి ఆస్పత్రిని ప్రభుత్వం త్వరలో స్వాధీనం చేసుకోనగలదని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంలో ప్రదర్శించిన "హూవెనీర్"ను "ఇండీజినస్ మెడిసిన్" డైరెక్టర్ శ్రీ నరసింహులు విడుదలచేశారు. పది పడకల ఆస్పత్రి ఈ కాలేజికి తోడ్పడగలదని చెబుతూ ఈ కాలేజిని త్వరలో గుర్తించగలమని హామీ నిచ్చారు.

రాష్ట్రంలో మొత్తం 17 యునాని ఆస్పత్రులు కలవని, వాటిలో రెండ్రాయలసీమ జిల్లాలో కలవని ఆయన తెలియజేశారు.

అంజుమాన్ ఇస్లామియాసంస్థ అధ్యక్షుడు సయ్యద్ షాహ్ బొకారి స్వాగతం చెబుతూ డాక్టరు అబ్దుల్ షాహిద్ తన తీవితాన్ని విద్యకోసం త్యాగం చేశారని. ఈ ఆస్పత్రి కులమతాలతో నిమిత్తం లేకుండా అందరికీ సేవచేయగలదని అన్నారు.

సభ ప్రారంభంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్ అంజుమాన్ సంస్థ కార్యకలాపాలను వివరించారు. ప్రిన్సిపాల్ సయ్యద్ వకీర్ఖాషా రాష్ట్రపతి సందేశాలు చదివి, వందన సమర్పణ చేశారు.

"గనులవద్దనే సూపర్ థర్మల్ కేంద్రాలను నెలకొల్పాలి"
మధ్యప్రదేశ్ ఇంజనీర్ల సదస్సులో శ్రీ నార్ల తాతారావు సూచన

జబల్పూర్, ఏప్రిల్ 12 — గనుల వద్దనే సూపర్ థర్మల్ స్టేషన్లను నెలకొల్పవలసిన అవశ్యకత కలదని, విద్యుత్ కొరతను నివారించడానికి జాతీయ స్థాయిలో గ్రిడ్ను ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు చైర్మన్ డాక్టర్ నార్ల తాతారావు ఉద్ఘాటించారు.

ఆయన నిన్న ఇక్కడ మధ్యప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్ల సంఘం సదస్సును ప్రారంభిస్తూ గనులకు దూరంగా థర్మల్ పవర్ స్టేషన్లను నెలకొల్పే పద్ధతికి పూర్తిగా స్వస్తి చెప్పాలని సూచించారు.

ఈ సదస్సు ఆరు రోజులపాటు కొనసాగుతుంది.

పరిశ్రమలను నెలకొల్పేవారు తమ అవసరాలకు విద్యుత్ రేట్లపై వివిధ రాష్ట్రాలలో పోరు చేయడానికి విద్యుత్ రేట్లు పై విధ్వంసం దోహదం చేస్తున్నదని, దీనిని తొలగించడానికి దేశమంతటా గ్రిడ్ టారిఫ్ ఒకే విధంగా వుండవలసిన అవసరం కూడా కలదని ఆయన వక్కాణించారు.

ఇందుకై కేంద్ర ప్రభుత్వం అణు విద్యుత్ కేంద్రాలు దేశంలో ఎక్కడవున్నా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అయ్యే వ్యయాన్ని సరాసరి లెక్కకట్టి, యూనిట్ ధరను దేశమంతా ఒకే విధంగా నిర్ణయించ వచ్చునని కూడా శ్రీ తాతారావు సూచించారు.

ఏ పద్ధతి ప్రకారంగానైనా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును కొనుగోలుచేయడం, అవసరమైన రంగాలకు, కొరత ఏర్పడిన విద్యుత్ ఉత్పాదన యూనిట్లకు పంచిపెట్టడం అవసరమని కూడా రాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ సూచించారు.

వివిధ నిత్యావసర వస్తువుల ధరలను క్రమబద్ధం చేయడం అన్నది ప్రభుత్వం తాలీయ విధానంగా నిర్ణయించడంవల్ల, విద్యుత్ శక్తి కూడా నిత్యావసరమైనందువల్ల, న్యాయమైన ధరకు విఘ్నంగా విద్యుత్పై వ్యాపారం జరగనివ్వరాదని, నిర్ణయించిన ధరపై సమాన పంపిణీ పద్ధతి ప్రాతిపదిక మినహా మరే విధంగాను ధరల విక్రయాలకు అస్కారమివ్వరాదని ఆయన అన్నారు.

'ఫాసిస్టు శక్తులతో చేతులు కలిపినపార్టీలను వెలివేయాలి'
దేశ ప్రజలకు శ్రీ సంజయ్ గాంధి విజ్ఞప్తి

పిరోజ్షా, ఏప్రిల్ 12—స్వాతంత్ర్యం కోసంచేసిన పోరాటమున్నప్పుడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని సమర్థించిన రాజకీయపార్టీలను వెలివేయవలసిందని యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ సంజయ్ గాంధి దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంగ్లో-సిఖ్ యుద్ధస్మారక చిహ్నాన్ని జాతికి అంకితం చేసిన అనంతరం జరిగిన సాహిదీ మహోత్సవంలో ప్రసంగిస్తూ పంద సంవత్సరాల క్రితం ఇక్కడ బ్రిటిష్, సిఖ్ సైన్యాల మధ్య జరిగిన యుద్ధం గురించి ప్రస్తావించారు.

ఆ యుద్ధంలో మన సేనలు ఓడిపోవడానికి వరాక్రమం లేకపోవడంకారణం కాదని, కొందరు ద్రోహులు బ్రిటిషు ప్రభుత్వాన్ని సమర్థించారని, వారే కాంగ్రెసు పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు వెన్నుపోటు పొడిచారనికూడా శ్రీ సంజయ్ గాంధి ఆరోపించారు.

వారు ఫాసిస్టు శక్తులతో చేతులు కలిపారనికూడా ఆయన గర్జించారు.

ఆ శక్తులు జనసంఘం, నిషేధించబడిన ఆర్. ఎస్. ఎస్. లని కూడా శ్రీ సంజయ్ గాంధి విమర్శించారు.

ఈ శక్తులు 1967 జనవరి ఎన్నికల తరువాత పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్లలో సంక్షోభాలను ఏర్పాటు చేసినవనికూడా యువజన కాంగ్రెసు నాయకుడు విమర్శించారు.

ఈ స్మారక చిహ్నాన్ని నెలకొల్పడానికి పదిలక్షల రూపాయలు వ్యయమైంది.

రైతులకు హితవు

పిరోజ్షాహ్, ఏప్రిల్ 12— పంపించిన సంకేతాలు పెండ్లిళ్ల ఇష్టపడినందున ఆరోగ్యకరమేకాంటే వ్యవసాయ సాధనాలు, ఇతర వస్తువులు, ధరలు సహేతుకమైన స్థాయికి తగ్గిపోయేవరకు ఓపిక పట్టి వుండాలని శ్రీ సంజయ్ గాంధి అన్నారు.

ఆయన ఇక్కడికి రైతుల సమక్షంలో మాట్లాడుతూ తూరుపటలు తక్కువ చేతలు ఎక్కువగా చూపించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన ఉద్ఘాటించారు.

సాంఘిక సమైక్యతా సాధనకు వీలుగా గ్రామాలలోనే హరిజనవాడలు: సదస్సు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నంజీపయ్య నగర్, హైదరాబాద్, ఏప్రిల్ 12—హరిజన మహోత్సవాల సందర్భంగా నిన్న ఇక్కడ జరిగిన హరిజనుల విశేష గృహాలు, తదితర సౌకర్యాల ఏర్పాటుపై చర్చించిన సంఘం, ముంగ్రులు తదు సర్పదనలలో హరిజన వాడల సంపర్కించి, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి ప్రయత్నించాలని సూచించింది.

రాష్ట్రంలో లభించే మిగులు భూములలో 50శాతం యువరైతులలోని పేదలకు ఇవ్వవలసిందిగా కూడా సంఘం ప్రభుత్వానికి సిఫారసుచేసింది. హరిజనులు అధికంగా వుంటే ప్రాంతాలకు ట్రెయినేజ్, విద్యుద్దీపాల వంటి సౌకర్యాలన్నింటిని, సాధ్యమయిన ప్రాంతాలలో విస్తరించవలసిందిగా కూడా ఈ సంఘం సిఫారసు చేసింది.

సంఘ సంస్కరణలను గురించి చర్చించిన సమస్త సాంఘిక సమైక్యతను పెంపొందించడానికి వీలుగా హరిజన వాడలను గ్రామాలకు దూరంగాకాకుండా గ్రామాలలోనే నిర్మించవలసిందిగాను, వారి కోసం ఏర్పాటుచేసే పాఠశాలలను హాస్టళ్ళను మామూలు పాఠశాలలు, హాస్టళ్ళతో కలిపివేయవలసిందిగా సూచించింది.

మాదిగ సంస్కరణలను గురించి జరిగిన సమస్యలో అంటరాని నంబంధించిన చట్టంలోని లోపాలను సరిదిద్దవలసిందిగా ప్రభుత్వానికి సలహాను పత్రాలు సూచించారు. ఈ అంశం గురించి మాస్వాములు స్వాతంత్ర్యానంతరపోయే అస్పృశ్యత చట్టంలో వుంచి వుండవని వారు ఉద్ఘాటించారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల సవరణ

గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచగలిగేటటువంటి అంశాలను చర్చించిన సమస్యలు కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య, పశు సంపద శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎన్. వెంకటరామారావు అధ్యక్షతవహించారు. వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలను సవరించవలసిందిగా ఈ సమస్యలు ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తిచేసింది. ఈ చట్టాన్ని అమలుజరిపే బాధ్యత కార్మిక శాఖ ఇన్స్పెక్టర్లకు ఇతోధిక అధికారాలు ఇవ్వవలసిందిగా సమస్యలు మంత్రి పత్రికలు ప్రభుత్వానికి సూచించారు. ఈ సంఘం చర్చలలో 25 మంది పత్రికలు పాల్గొన్నారు.

హరిజనులకు విద్యా సౌకర్యాల మీద గురించి చర్చించిన సంఘం మొబైల్ పాఠశాలలు, సంచార గ్రంథాలయాలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరే తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీయుతులు విద్యాసంస్థలు, కార్పొరేట్ యాజమాన్యాలు, విద్యాసంస్థలలోను 25 శాతం సీట్లను షెడ్యూల్డ్ కులగుల విద్యార్థులకోసం కేటాయించవలసిందిగాకూడా ఈ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీ యు. ఎస్. ఫెలిక్స్, పశుసంవర్ధక మంత్రి శ్రీ కె. వెంగళరావు ఈ సంఘం చర్చలలో పాల్గొన్నారు.

సంగ్రహము. చిత్రిత సమస్యలలోని పాలసలాంటి విధానాల నివారణలో ఇవి అవసరమని రోజువారీ సమస్యలు, అట్టి విధానాలు చేయువారు ఉద్యోగాలు, ఉపాధి గృహాలు స్వయం ఉపాధికి ఋణాలవంటివి ఇవ్వాలని సాంఘిక సమైక్యత గురించి చర్చించిన సదస్సు / ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

వ్యవసాయ కార్మికులకు కార్మిక సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగాను, కార్మికులకు పరిహారం ఇచ్చే చట్టాన్ని వ్యవసాయ కార్మికులకు కూడా వర్తింపచేయవలసిందిగాను వారికి నిర్ణయించిన కనీస వేతనాలను అమలు జరిపించడానికి ప్రతి ఫిర్యాదు, ప్రతి తాలూకాకు ఒక అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టరును నియమించవలసిందిగాను వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించే సంఘాలు సిఫారసు చేసింది.

ఉద్యోగాలు, సర్వీస్ నిబంధనలను చర్చించిన సమస్య ప్రభుత్వానికి చేసిన ముఖ్యమైన సిఫారసులలో ఖరదీ—మెమొర్డ్ తరగతులకు అభ్యర్థులకు ఉద్యోగాలలో ప్రమోషన్లు ఇచ్చే అంశాన్ని ప్రభుత్వమే పరిశీలించాలన్నది.

వ్యవసాయేతర కార్మిక కార్యక్రమాలను చర్చించిన సంఘం, రాష్ట్రంలోని పారిశ్రమిక సంస్థలు కార్మికులకు ఆధునిక సౌకర్యాల పద్ధతులలో శిక్షణ ఇచ్చే సమగ్ర మైన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుజరిపి తయారుచేయవలసిన అవశ్యకతను ఉద్ఘాటించింది.

మంత్రి రాజారాం వివరణ

సంస్థల ద్వారా హరిజనులకు ఆర్థిక సహాయం అందజేసే అంశం గురించి సంఘం చర్చలను విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ రాజారాం ప్రారంభిస్తూ హరిజన మహోత్సవ లక్ష్యాలను వివరించారు.

హరిజనులలో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయంసమృద్ధిగా వుండడమువలన మని అయన ఉద్బోధించారు.

కుటుంబ నియంత్రణకు కొత్త ప్రోత్సాహం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12— ఇప్పటి వరకు డబ్బుయిస్తున్నారని కొందరుంది, నిన్న కుటుంబంగా వుంటుందని కొంతమంది కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకొంటే, ఇప్పుడు డిల్లీలో మెట్రుమంది టిక్కెట్టు లేకుండా సినిమాలు కార్యక్రమం చూడవచ్చునని శస్త్రచికిత్సలు చేయించుకొంటున్నారు.

తమ అభిమాన సినిమాలను ఉలాంటి అవ్వకుండా చూడవచ్చు అని యిస్తుంటే 60 మంది పైగా కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. ఇంకా ఎక్కువ మంది చేయించుకోడానికి సిద్ధంగా వున్నారు.

ఇక్కడి లాజ్పత్నగర్ స్టేడియంలో జరిగే సినీ, రహదారుల ప్రదర్శనలలో సోదరగాయకులలో సహా పందలాది హిందీ ఉలన చిత్ర నటీ, నటులు పాల్గొంటారని భావిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ఏడు లక్షల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందని కార్యక్రమం నిర్వాహకులు భావించినందున, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నవారికి ఉచిత ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు.

రెండవ ఇన్నింగ్స్లో భారత జట్టుచే వికెట్ నష్టానికి 134

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఏప్రిల్ 12— వెస్టిండీస్ జట్టులో ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్లో వెస్ట్ విజయం సాధించడానికి ఇండియాఇంకా 269 పరుగుల చేయవలసివుంది.

నిన్న నాల్గవ రోజు ఆట ముగిసే వేళకు భారత జట్టు రెండవ ఇన్నింగ్స్లో ఒకటి నష్టానికి 134 పరుగులు చేసింది.

అంతకుముందు వెస్టిండీస్ 6 వికెట్ నష్టానికి 271 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన తరువాత ఇండియా విజయం సాధించడానికి 8 గంటల 55 నిముషాలు వ్యవధిలో 403 పరుగులు చేయవలసి వుంది.

గవాస్కర్ అద్భుతంగా బ్యాటుచేసాడు. 86 పరుగులతో నాటౌట్గా మిగిలాడు.

తొమ్మిది వికెట్లున్నవి చేతిలో ఇండియా విజయం సాధించడానికి 269 పరుగులు చేయవలసి వుంది. అయితే నేడు రోజంతా మిగిలి వుంది. విజయ గుంటలో వెస్టిండీస్ జట్టు 20 మందేలను ఔటు చేయాలి.

గవాస్కర్ 86 పరుగులు, సుహేంద్ర అమర్నాథ్ 14 పరుగులతోను బ్యాటింగ్ చేస్తున్నారు.

గెలుస్తాడో అనుకున్నదే బౌలింగ్లో క్యాచులతో బ్యాట్చేయగా 28 పరుగులతో [illegible]

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్ 6 వికెట్ల నష్టానికి 271 పరుగులుచేసింది.

ఆంధ్రస్కోరు: 27-5-88-2, రెండవ రామన్ 30-3-5-65-3. జేడి 25-3-76-1.

రామనాథపురం జిల్లా గ్రామంలో గుప్తనిధుల పట్టివేత

మదురై, ఏప్రిల్ 12 — రామనాథపురం జిల్లాలో పట్టణ్ణ అధికారులు మొన్న జరిపిన మెరుపు దాడులలో 1.06 లక్షల రూపాయల విలువగల బంగారపు నిల్వలను స్వాధీనం చేసుకొన్నారు.

ఇక్కడికు సుమారు 25 కి.మ

మూసీ ప్రాజెక్టుకు తాగునీరు

సూర్యాపేటలో మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, ఏప్రిల్ 12 — మూసీ ప్రాజెక్టుకు, సూర్యాపేట తాలూకాలోని ఇతర ప్రాంతాలకు త్రాగునీరు సరఫరా చేయడానికి సూర్యాపేటలో సర్వేపల్లి రిజర్వాయర్ నిర్మించడానికి ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ఎత్తైజ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఇటీవల విలేకరులకు తెలియజేశారు. విజయవాడ వెడుతూ సూర్యాపేటలో మంత్రి కొద్దిసేపు ఆగారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ తనమోలు వెంకటరావుకూడా వున్నారు. సర్వేఅనీమను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, ఎత్తైజ శాఖ మంత్రికి మూసీ ఆయకట్టుదారుల పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. విద్యాసాగరరెడ్డి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

పంటలకు అవసరమయిన నీటిని అందివ్వడానికి నాగార్జునసాగర్ ఎడమకాల్వకు ఏప్రిల్ ఎనిమిదవ తేదీ వరకు నీటిని వదలడం జరుగుతుంది. కుడికాల్వకు ఏప్రిల్ 15 వ తేదీ వరకు నీటిని వదలడం జరుగుతుంది మంత్రి శ్రీ వెంకటరావు తెలియజేశారు. ముఖ్యమైన రోడ్లను బాగుచెయ్యడానికై పనులు కల్పించవలసిందిగా శాసనసభ్యులు శ్రీ వెంకటనరసయ్య, శ్రీ ఎడ్ల గోవయ్య రోడ్లు, భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అధికారులు, అనధికారులు, మంత్రులకు స్వాగతం చెప్పారు.

సూర్యాపేటలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నందిని వెంకటకృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సిబ్బందితోను, విద్యార్థులతోను ఆయన తర్కించారు. విద్యార్థులలో వున్న విద్యా ప్రమాణాల విషయంలో మంత్రి శ్రీ కృష్ణారావు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. పాఠశాల ఆవరణలో వున్న లిక్కర్ షాపును మూసివేయించవలసిందిగా హెడ్ మాస్టరును మంత్రి ఆదేశించారు.

"బేబీ బాయిలర్స్"

బౌత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చీఫ్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 12— అయిదు గ్యాలన్లకన్న తక్కువ పరిమాణం కలిగినటువంటి బాయిలర్స్ చట్టం క్రింద అనిరావని చెప్పి ప్రస్తుతం పెక్కు కంపెనీలు "బేబీ బాయిలర్స్" అనిచెప్పే వాటిని పెక్కుమంది తయారు చేస్తున్నారని బాయిలర్స్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మీస్ తెలియజేశారు.

అమాయకులైన బౌత్సాహిక పారిశ్రామిక వేత్తలను, ఇంజనీర్లను కూడా వారు మోసం చేస్తున్నారని, అని ఎక్కువ పరిమాణం గలవని అయితే బాయిలర్స్ నిబంధనలకు అనుగుణంగా లేవని అయిన తెలిపుచేశారు. అటువంటి బాయిలర్లను రిజిస్టరు చేయడం గాని వని తెయడానికి అనుమతించడంగాని జరగదని ఆయన స్పష్టం చేశారు

అందువల్ల అటువంటి బాయిలర్లను కొనుగోలుచేసే ముందు బౌత్సాహిక పారిశ్రామిక వేత్తలు అందుకు సంబంధించిన అధికారులను సంప్రదించిన వలసి వుంటుంది. "బేబీ బాయిలర్స్" అని చెప్పేవాటిని ఇంతకుముందే కొనివుంటే, తరువాత కేసులో ఇదు కోకుండా నివారించడానికి అవసరమైన సలహాలకోసం బాయిలర్స్ శాఖాధికారులను కలుసుకోవలసివుంటుందని ఆయన చెప్పారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం బడ్జెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12— శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం 1976.77 బడ్జెట్ అందవలసిన ఇటీవల జరిగిన ట్రస్టుబోర్డు సమావేశంలో ఆమోదించారు. ఈ బడ్జెట్‌ను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి. టి. నాయుడు ప్రతిపాదించారు.

1976_77 లో ఆదాయం 15 లక్షల 50 వేల 670 రూపాయలు. ఇందులో ఆస్తులుగా ఇచ్చిన 50 వేల రూపాయలు తీసివేస్తే నికరం 2 50 వేల రూపాయలుపై వడ్డీ 165 వేల పెట్టుబడుల అనుసంధరణ, తిరుమల తిరుపతి దేవస్థానంనుంచి అయిదు లక్షల ఋణం, ఫిక్స్‌డ్ డిపాజిట్లను లక్షకు పెంచడం, ఇతరాలు సేకరం మీగిలిన నిధులు 94 వేల 600 రూపాయలు.

ఈ బడ్జెట్‌లో కొన్ని ప్రధాన కేటాయింపులు : 1. దాసూ అన్నదానం పద్దు పేరుపు పరమ్మతులకు 28 వేలు (2) శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం (హరి నిర్మాణానికి 21 వేల 250. (3) శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం ప్రవేశగోపురం పరమ్మతులకు 22 వేల 400. (4) శ్రీ మల్లికార్జునస్వామి వాహనం పరమ్మతు 19 100 (5) బ్యాడ్జీలు అప్రెంటీస్ కార్మికుల నిర్మాణానికి 41 వేలు (6) శ్రీ కాళీ కళ్యాణేశ్వరస్వామి దేవాలయం గోపురం పరమ్మతు 17 600 (7) మొండిగోపురం (శివయ్య గోపురం) నిర్మాణానికి 15 వేలు. (8) అతిథి భవనంపై మెడల అంతస్తు నిర్మాణానికి 10 వేలు (9) యాత్రికుల షెడ్డు. కారు పార్కింగ్ షెడ్ నిర్మాణానికి 80 వేలు (10) తిక్కెల గాలిగోపురంపై బోలెలి నిర్మాణానికి 10 వేలు. (11) అతిథి గదుల హాలు నిర్మాణానికి 40 వేలు. (12) శ్రీమల్లి కంఠేశ్వరస్వామి దేవాలయం కడప స్లాబ్ పారింగకు 29 వేల 100 రూపాయలు. శ్రీ వీరభద్రస్వామి దేవాలయం నిర్మాణానికి 20 వేలు.

శ్రీకాళహస్తిరస్వామి దేవస్థానం బృహత్ ప్రణాళిక క్రింద ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు ప్రారంభించడం ఇదే ప్రథమం

హైదరాబాదు నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ

హైదరాబాద్, ఏప్రిల్ 12— అంబనగరాలలోని ఎయిడెడ్ గ్రంథాలయాలు గ్రాంట్లకోసం ఎంపీ దరఖాస్తులు వచ్చేనెల ఒకటవ తేదీలోగా నగర కేంద్ర గ్రంథాలయానికి తీసుకుని నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఇటీవల ప్రకటించారు

సరిగ్గాయిన వివరాలతో దరఖాస్తులు పెట్టినవారికి 1976_77 సంవత్సరానికి ఈగ్రాంట్లు ప్రమాణికంగా గ్రంథాలయ సంస్థద్వారా కేటాయిస్తారు నిబంధనలు కార్యాలయంనుంచి చేసే పేకలో ఎప్పుడైనా దరఖాస్తులను అందచేయవచ్చు.

ఇనాం భూముల పట్టాల స్థిరీకరణ

హుజూరునగరు తాలూకా రైతుల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, ఏప్రిల్ 12— ఇనాం భూములకు 1967 లో ఇచ్చిన రైతువారీ పట్టాలను స్థిరీకరించవలెనని, ఇనాందార్లకు అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వమే భరించవలెనని ఇటీవల నల్లగొండ జిల్లా హుజూరునగరిలో జరిగిన తాలూకా ఇనాం కొనుగోలు దార్ల మహాసభలో విజ్ఞప్తిచేశారు.

దాదాపు 15-20 ఏండ్ల క్రితం క్రయ-విక్రయాలు జరిగి, అనేక ప్రదేశాలకు బదిలీ అయిన రైతాంగాన్ని భూములనుంచి తొలగించవలెనని, నేడు విన పద్ధతినాదాలు సాంఘిక విద్రోహం చేకూర్చుతాయని, వాస్తవిక పరిస్థితిని గమనించి లోక లేని కానివలెనని, ఈ రైతులలో నూటికి 90 మంది విక్రయ పేరలేనని వీరు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి భూపంపిణీ అయిన వ్యవహారాలలో ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కొనసాగించవలెనని ప్రభుత్వాన్ని వారు అభ్యర్థించారు.

ఆ భూములనే నమ్ముకున్న రైతాంగానికి న్యాయం చేకూర్చవలెనని కూడా వీరు కోరారు.

సభకు శ్రీ చింతకుంట్ల వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో పాల్గొన్న సుమారు అయిదు వందల మంది నేరుగా వెళ్ళి తహసిల్దారుకు ఈ మేరకు వినతి పత్రాన్ని అందచేశారు.

సభలో సర్వశ్రీ కె. ఓంకారం, కె. వి. రెడ్డి, చింతలపాటి రామలు, పళ్ళ రాంరెడ్డి, కోట నారాయణ, యోగానందం, చిట్యాలగోపిరెడ్డి ప్రసంగించారు.

పిల్లలకు వైద్యం

హుజూరునగరు, ఏప్రిల్ 12— నల్లగొండ జిల్లా హుజూరునగరులో లయన్స్ క్లబ్బు ఆధ్వర్యాన డి.టి ఇంజక్షన్లను ఆరు నుంచి 12 సంవత్సరాలలోపు పిల్లలకు ఇటీవల ఉచితంగా ఇచ్చారు.

కార్యక్రమంలో డాక్టరు రాధాకృష్ణమూర్తి, డాక్టరు కృష్ణమాచార్యులు ప్రముఖప్రాత వహించారు రబ్బు అధ్యక్షులు శ్రీ ఎం. ఎం. నరసింహారావు ఇందుకు శ్రద్ధవహించారు. ఉపాధ్యక్షులు శ్రీ కె. వి. రెడ్డి పాల్గొన్నారు.

జనవరికి ముందే ఉత్పత్తి

ప్రారంభించిన సంస్థకు పారిశ్రామిక శాఖ సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 12— గత ఆరవ 1వ తేదీకి ముందే ఉత్పత్తి ప్రారంభించిన పారిశ్రామిక యూనిట్లు పారిశ్రామిక ప్రోత్సాహక పథకం క్రింద అర్హత సర్టిఫికెట్ పొందడానికి మార్చి 9వ తేదీ మంది మూడునెలల లోపల పరిశ్రమల శాఖ రిజిస్ట్రేటర్‌లో తమపేరు నమోదు చేయించుకోవాలని పరిశ్రమలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అందువల్ల అటువంటి పారిశ్రామిక సంస్థలు యజమానులు అయిన జిల్లాలకు చెందిన డిప్యూటీ డైరెక్టరు, డిప్యూటీ డెవలప్‌మెంట్ ఆఫీసరును కలుసుకోవాలి. వచ్చేజూన్ 30వ తేదీలోపల అర్హత సర్టిఫికెట్ పంపడానికు తమ పేరు నమోదు చేయించుకోవాలని పరిశ్రమలశాఖ సలహా యిచ్చింది



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంలో హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన "ముందు, పూర్వపు ఆంధ్రాన్ని నివారించవద్దు" అన్న ప్రదర్శనను గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సందర్శించినప్పటి ఫొటో. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లును కూడా ఫొటోలో చూడవచ్చు

వ్యవసాయ కార్మికులతో జిల్లా స్థాయి మహాసభలు

—పరంగల్లులో మంత్రి శ్రీ అంజయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్లు, ఏప్రిల్ 12— స్థానిక ఆకారపు తోటలో వరంగల్లు జిల్లా దళిత జాతీయ సంఘం వారు ఇటీవల ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటూ ఆహారధాన్యాల ధరలు తగ్గిన ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాన్ని ఇవే రామ అధికంగా నష్టపోతారని భూస్వాములు, కామందులు వాదిస్తున్నారని ఎరువులు, డీజెల్ ఆయిల్ ధరలు పెరిగినప్పుడు, కరెంటు, మోటార్లకు విద్యుత్తు సరఫరా యూనిట్ రేట్ పెరిగినప్పుడు కిమ్మనకుండా ఊరుకుంటే, కష్టపడి పనిచేసే వ్యవసాయ కార్మికునికి న్యాయం చేకూర్చడానికి ప్రభుత్వం నిర్ణయించినపుడు సహకరించకపోవడం శ్రేయస్కరంకాదని, వాస్తవానికి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలు తక్కువగా వున్నాయని అన్నారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టమంగా అమలుజరిగేట్లు చూడడానికి జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ అధ్యక్షులు ఇవ్వవలసి ఈ విషయంలో పాటుపడుతూ జరిగే అయా అధికారులే బాధ్యత వహించవలసివుంటుందని శ్రీ అంజయ్య హెచ్చరించారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి మహబూబ్‌నగర్‌లో ఇటీవల పెద్దఎత్తున జిల్లా స్థాయి వ్యవసాయ కార్మికుల మహాసభను నిర్వహించారని, అదేవిధంగా అన్ని జిల్లాలలో వ్యవసాయ కార్మికుల మహాసభలను నిర్వహించడానికి వారు సమాయత్తం కావలెనని, సంఘటితం కావలెనని మంత్రి అంజయ్య సూచించారు.

కార్యక్రమంలో శ్రీ పి. ఉమారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. వరంగల్లు జిల్లా దళితజాతుల సంఘం అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ మేకల వీరయ్య తొలుత స్వాగతం పలికారు.

సమస్యలు సమ్మెలతోకాక సంప్రదింపులతో పరిష్కారం అవుతాయని తాను భావిస్తున్నానని మాజీ కార్మికశాఖ మంత్రి డాక్టరు టి. ఎస్. మూర్తి పర్కొనిచారు.

అనంతరం మిల్లు వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ పి. సుందరరాజు నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులలో ఐక్యత కొరవడడం వల్ల భూస్వాములు అనుకూలంగా నడుచుకొన్నారని అన్నారు.

శ్రీ టి. అమ్మయ్య కూడా మాట్లాడిన సభకు జిల్లా దళిత జాతుల సంఘం కన్వీనర్ శ్రీ పల్లెకం వందన సమర్పణం చేశారు.

బీడీ కార్మికుల సభ

వరంగల్లు స్టేషన్ రోడ్డులోని కాకతీయేశ్వరాలయం ఆవరణలో బీడీ ఫ్యాక్టరీ కార్మికులు ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటూ కార్మికులకు కనీస కూలి విషయంలో ప్రభుత్వం అదేశాలను పాటించని ఆయా బీడీ ఫ్యాక్టరీల యజమానులపట్ల తక్షణమే చర్యలను తీసుకోవలసినదిగా కార్మిక శాఖ డిప్యూటి కమిషనరుకు ఆదేశాలను జారీచేయగల మని హెచ్చరించారు.

మాజీ శాసనసభ్యులు, యూనియన్ అధ్యక్షులు డాక్టర్ టి. ఎస్ మూర్తి మంత్రి శ్రీ అంజయ్యకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీ పి ధర్మారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ పి. ఉమారెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ బీరవోలు జనార్దన రెడ్డి సభలో పాల్గొన్నారు. శ్రీపి. సుందరరాజు నాయుడు మాట్లాడిన సిపిఐ యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఇస్సుకాయల రాజయ్య వందన సమర్పణం చేశారు.

శ్రీకాకుళంలో 96.1 శాతం మేరకు పన్నుల వసూళ్ళు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 12— శ్రీకాకుళం పట్టణంలో 1975.76 లో 96.1 శాతం మేరకు పన్నులు వసూళ్ళు చేశామని, ఇది ఒక రికార్డు అని మున్సిపల్ కమిషనర్ శ్రీ డి. వి. రామానాయుడు చెప్పారు.

ప్రధానమైన రోడ్డు అక్రమణలను పూర్తిగా తొలగించినట్లుకూడా ఆయన చెప్పారు. బొమ్మల వీధి హరిజనవాడలోని రోడ్డులోనూ 27 రోడ్లను పర్మిత్తులు చేసినట్లు ఆయనతెలియజేశారు.

మునిసిపాలిటీ 1.40లక్షలతో కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లుకూడా ఆయన తెలియజేశారు సిమెంట్ రోడ్ల నిర్మాణం. కొత్త పాయ్కు నిర్మాణం పని జరుగుతున్నట్టు కమిషనర్ వివరించారు.

త్రిపురారంలో రైతుజనోత్సవం

మిర్యాలగూడెం, ఏప్రిల్ 12— నల్లగొండజిల్లా త్రిపురారం రైతులు నూతన వరం ఎదురులను దాడి, యాజమాన్య పద్ధతులను అనుసరించి మంచి పరిణామాలు సాధిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఇటీవల ఇక్కడకు సమీపాన పెన్పహాడ్ త్రిపురారంలో జరిగిన రైతు జనోత్సవాన్ని ప్రారంభిస్తూ వివరించారు.

మద్రాసు ఫెర్టిలైజర్స్‌వారు త్రిపురారంలో 'రైతు సహాయ' గ్రామ పథకం విజయవంతం అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ రైతుజనోత్సవానికి కంపెనీ మార్కెటింగ్ మేనేజరు శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ కనకచలరావు, స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సభలో మేనేజరు శ్రీ రత్నాకరరావు, పాలాలపై ఏరియా మేనేజరు శ్రీ రాఘవన్ సభలో ప్రసంగించారు. రీజనల్ డిప్యూటీ శ్రీ జి కృష్ణయ్య వందన సమర్పణం చేశారు.

కాలేజి రజతోత్సవాలు

అమలాపురం, ఏప్రిల్ 12— వచ్చే నెల 26న ఇక్కడ జరిగే నాటక కళా కౌశలం పోటీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విద్యా, ఆర్థిక, సమాచార శాఖల మంత్రులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీ పిడతల రత్నరెడ్డి పెక్కుమంది అధికారులు, అధికారులు పాల్గొంటారని కాలేజి పాలక సంఘ అధ్యక్షుడు శ్రీ నడింపల్లి రామభద్రరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

వాల్తేర్ రైలు స్టేషన్‌లో క్రాస్ ప్లాట్‌ఫారం:

రాష్ట్ర ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

కాకినాడ, ఏప్రిల్ 12— మద్రాసు సెంట్రల్, హౌరాస్టేషన్లలో వున్నమాదిరి ఒక "క్రాస్ ప్లాట్‌ఫారం"ను దక్షిణ మధ్యరైల్వే, అగ్నేయ రైల్వేలకు చెర్మి నగరాన్ని వాల్తేరు స్టేషన్‌లో నిర్మించాలని కోరుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర మాజీ విద్యామంత్రి డాక్టరు ఎం. వి. కృష్ణారావు ఇటీవల ఇక్కడ రైల్ మిల్డ్సుహాల్‌లో జరిగిన రాష్ట్ర ప్రయాణీకుల సంఘ కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించగా, దానిని సమావేశ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

డాక్టరు కృష్ణారావు తీర్మానంలో ఈ క్రాస్ ప్లాట్‌ఫారం నిర్మాణం వల్ల దుర్గమలతో దాదాపు రైలు ప్రయాణీకులు స్టేషన్‌లో ప్లాట్‌ఫారములను దాటడానికి రైలు బ్రిడ్జిను ఎక్కి దిగవలసిన అవసరం లేకుండా పోయిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సమావేశానికి సంఘ అధ్యక్షుడు, సర్వారాయ కెమికల్స్ సంస్థ మేనేజరు శ్రీ ఎం. అమృతరావు, మధ్య అధ్యక్షత వహిస్తూ గుంటూరు దక్షిణమధ్య రైల్వే పరిధిలో ప్రగతి గిరించి ప్రస్తావించి రామన్న పంపు త్రంలో మరిన్ని అభివృద్ధి పనులను సాధించగలమని ప్రయాణీకుల సంఘం ఆశిస్తున్నదని అన్నారు.

వాల్తేర్-న్యూఢిల్లీ సమస్యమధ్య, కాకినాడ-వాల్తేర్ మధ్య, మచిలీపట్నం-వాల్తేర్ మధ్య, మచిలీపట్నం, హైదరాబాదు మధ్య నేరుగా నడిచే రైళ్ళను ప్రవేశపెట్టాలని సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను డిలీట్ ఇంజన్‌ను అమర్చి, దాని వేగాన్ని పెంచాలని, తిరుగు ప్రయాణంలో అది మధ్యాహ్నం 12 గంటలకు కాకినాడకు చేరేటట్లు చూడాలని రైల్వే అధికారులను కోరుతూ సమావేశంలో తీర్మానాలు చేశారు.

కాకినాడ-వాల్తేరు మధ్య, కాకినాడ-మచిలీపట్నం మధ్య రాత్రి 7 గంటల తరువాత అయిదు దేరే డిలక్స్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆర్. టి. సి అధికారులకు విజ్ఞప్తి చేస్తూ వారు ఒక తీర్మానం ఆమోదించారు.

కాకినాడలోని ఆర్. టి. టి. బస్ స్టాండును ఇప్పుడు వున్న చోటు నుంచి మరొక ప్రదేశానికి తరలించారు అని, రాజమండ్రి బస్ స్టాండును పట్టణపొదుల కోర్కెమేరకు స్టేడియం గ్రౌండ్లలోనే ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి. అధికారులను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

కాకినాడ-సామర్లకోట రైల్వేస్టేషన్ల మధ్య మిసి బస్సులను నడపాలని ఆర్. టి సి అధికారులను కోరుతూ సమావేశ సభ్యులు ఒక తీర్మానం ఆమోదించారు.

సమావేశంలో సర్వశ్రీ వి. దామోదరాజు ఎస్ ఆర్ ఆంజనేయులు (రాజమండ్రి) నక్కా సూర్యనారాయణమూర్తి (కాకినాడ), ఎస్ ఎస్. కృష్ణాజీ శ్రీ రంగాచార్యులు. డాక్టరు అమ్మన్నపంతులు. ఎం. శ్రీరామమూర్తి, శ్యామల అప్పారావు మాట్లాడారు.

తొలుత దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. ఎం. తరియన్ మాట్లాడుతూ రైల్వే అధికారుల పరిశీలనలో వున్న వివిధ ప్రతిపాదనల గురించి వివరించారు.

ప్రయాణీకుల సంఘం కార్యవర్గం సమావేశం ఆమోదించే తీర్మానాలను పరిశీలించి, అవి కార్యరూపం దాల్చేటట్టు చూస్తామని అన్నారు చేశారు.

కృష్ణంశెట్టిపల్లి రైలు స్టేషన్

మంత్రి శ్రీ రంగారెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, ఏప్రిల్ 12— ఇటీవల ఇక్కడకు మూడు మైళ్ళ దూరానవున్న కృష్ణంశెట్టిపల్లిలో నూతనంగా నిర్మించిన పాగిహాల్ట్ రైలుస్టేషనును రాష్ట్ర అర్థికశాఖమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

స్టేషన్ భవనానికి కూడా ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ రంగారెడ్డి ఈ స్టేషనును ప్రారంభించడానికి పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యచేసిన కృషిని కొనియాడారు.

ఈ స్టేషన్ నిర్మాణంలో త్వరలోనే గిద్దలూరు, కృష్ణంశెట్టిపల్లి కలసిపోతుందన్న అభిప్రాయాన్ని అయన వెలిబుచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య గిద్దలూరులో మినహా అన్ని తరగతి ఎయిడ్‌గా వున్న రైల్వే గేట్లువద్ద కాపలావారిని వుంచి దానిని పటిష్టంచేయవలసిన, (దోర్నాలపాలెం - గుంటూరు మీదుగా గేటు - ఎయిడ్ గేటుగా మార్చవలసిన సూచించారు.

విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పిరియస్ తొలుత స్వాగతం పలుకుతూ ఇక్కడి ప్రస్తుతం వగటిపూట రైళ్ళు మాత్రమే ఆగుతాయని వివరించారు.

జిల్లా పరిషత్తు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ ముప్పు ముత్తిభాస్కర రెడ్డి కూడా ప్రసంగించి సభకు శ్రీ వి. చంద్రశేఖరి వందన సమర్పణం కావించారు

మంతపేటలో ఎడ్ల పందెములు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఏప్రిల్ 1— తూర్పుగోదావరి జిల్లా మండపేట యంగ్ వర్కర్స్ యూనియన్, లయన్స్ క్లబ్ పందుక అధ్యర్యాన ఉభయ గోదావరులు కృష్ణా జిల్లాలోని ఎడ్ల పోటీలు ఇటీవలజరిగాయి. పోటీలకు శాసనసభ్యులు శ్రీ పలూరి రామకృష్ణచౌదరి ప్రారంభోత్సవం చేశారు.

పశు సంవర్ధక శాఖ రిజనల్ అసిస్టెంటు డైరెక్టరు, మండపేట యూనియన్ రిపాబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టరు కె. ఎల్. ధర్ పోటీలను నిర్వహించారు.

ఏలూరులోని ఆల్ ఇండియా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ వి. కమలాకరరావు, పాలకొల్లు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎ. వెంకటరామయ్య, అనపర్తి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి. సత్యనారాయణరెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

మండపేటకు చెందిన శ్రీ అల్లా రామలింగ బుల్లిపాపయ్య చౌదరి, శ్రీ పేగళ్ళ రామమూర్తి, కృష్ణాజిల్లా అమీరికుకు చెందిన శ్రీ కె. వి. కృష్ణారావు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను పశువులకు గెలుచుకున్నారు

హెచ్చు అరువు మోటారు పోటీలలో శ్రీ పోలిన వెంకటరావు (మండపేట)కు చెందిన ఎడ్లు ప్రథమ బహుమతి వి. శ్రీ కొప్పాక వీరభద్రచౌదరి (ముప్పర్తిపాడు, పశ్చిమ గోదావరి జిల్లా) ఎడ్లు ద్వితీయ బహుమతిని, శ్రీ కొప్పాక బలరామకృష్ణుడు చౌదరి (మండపేట) ఎడ్లు తృతీయ బహుమతిని గెలుచుకున్నాయి.

మండపేట సూపర్‌వైజర్ వెటర్నరీ డాక్టర్ వి. శ్రీ మండపేట యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. సత్తిరాజు బహుమతులను పంచారు.

కాకినాడలో ఆంధ్రప్రదేశ్ పిపరీస్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పిపరీస్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎం.ఎస్. సంజీవరావు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారిని హైదరాబాదులో చూడవచ్చు

యాత్రా కేంద్రంగా విజయపురి

ప్రాంతం అభివృద్ధికి 4 లక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, ఏప్రిల్ 12— చరిత్రాత్మక పర్యటన కాబట్టి వారోత్సవాలు పండుగ్యంగా నాగార్జునసాగర్ యాత్రా కేంద్రంగా ఇటీవల ఇక్కడ ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ డుడు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ డి. లక్ష్మీనరసింహరాజు నాగార్జునసాగర్‌లో పర్యాటకులకు ఇంకా సౌకర్యవంతమైన పర్యాటకులకు ఇంకా సౌకర్యవంతమైన పర్యాటకులకు సౌకర్యవంతమైన పర్యాటకులకు సౌకర్యవంతమైన పర్యాటకులకు

మిమిక్రీ పోటీ ప్రదర్శన ఈనెల 19 సాయంత్రం 5.00 గంటలకు విజయవాడ నగరంలో (పెరిల్ ఛాంబర్ ప్రక్కన) స్థలంలో జరుగుతుంది. సంగీత దర్శకులు శ్రీ యస్. యస్. విశ్వనాథం. గాయకులు శ్రీ యస్. పి. బాలసుబ్రహ్మణ్యం అండ్ పార్టీ ముఖ్యఅతిథులుగా పాల్గొంటారు. పోటీదారులకు ప్రాథమిక పన్నికలు 19.4.78 తేదీన 10.30 గంటలకు విజయవాడ మొగల్రాజపురం మధు గార్డెన్స్‌లో జరుగుతాయి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor , Narla Venkateswara Rao. Resident Editor Nandury Ramamohana Rao.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 14

విజయవాడ

ఉ॥ 7-30 వార్తావ్యాఖ్య : ఆర్.వి.బి. శర్మ 8-30 కోటిపల్లి ప్రభాకరరావు : గానం మ॥ 11-45 చిత్రగీతి సా॥ 5-45 లలిత సంగీతం : ఎం.వి. నాగరాజు.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 8-30 మంగళ పనిజ : గానం మ॥ 12-05 ప్రపంచం సీతారాం : వేణువు 1-00 చిత్రగీతి 1-30 హనుమకొండ, అఖిల భారత మహాజనపద సత్యులు సమర్పించు కవుల కార్యక్రమం సా॥ 7-15 మెట్టపేద్యపు చెలరువలు డాక్టరు ఇ. వెంకటేశ్వర్లు 8-00 మీరు కోరిన పాటలు 9-45 విజ్ఞాన,సాంకేతిక శాస్త్రాలు-సంచికా కార్యక్రమం.

హైదరాబాద్ - బి

సా॥ 8-35 ప్రాదేశిక సంగీత : సుమన్ హేమాద్రి బృందం 9-00 దీపారి నాగ్ : గానం. యువవాణి : ఉ॥ 7-05 మహేష్‌బాబు : తల్లి 7-20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు సా॥ 6-10 ఆర్. రాజలక్ష్మి : గానం.

విశాఖపట్టణం

మ॥ 1-05 ఇవటూరి విజయేశ్వరరావు వయోలిన్ సా॥ 5-45 ఎం. డి. రామనాథన్ : గానం 8-00 "హరిజనోద్ధరణ" డాక్టరు అంబేద్కర్ పాత్ర ఎస్. సుందరరావు ప్రసంగం 8-15 రాగంహరి.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు : ఆచార్య జీ.రెడ్డి, చెన్నారెడ్డి 7-30 డి. పాండురంగరాజు : గానం 8-30 చిత్రమంజరి మ॥ 12-05 చిత్రలహరి 1-00 ఓలేటి వెంకటేశ్వర్లు : గానం సా॥ 5-45 కన్నడ, బెంగాలీ, ఉర్దూ, గుజరాతీ భాషలలో పాటలు 8-00 అభినయ.

మద్రాసు - ఎ

ఉ॥ 8-20 వైరమంగళం ఎస్. లక్ష్మీ నారాయణ : గానం మ॥ 12-02 ఎస్. డి. శ్రీధరన్ : వయోలిన్ 1-30 పి.వి. జయరామన్ : గానం, సా॥ 8-00 జావళి సంగీతోత్సవం.

మద్రాసు - బి

ఉ॥ 7-25 శారదా రామచంద్రన్: గానం మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం సా॥ 8-15 ఎం. ఎస్. గోపాలకృష్ణన్ : వయోలిన్ 8-33 బిన్నిల్లాజాన్ బృందం 9-30 నాటిక 10-00 పాశ్చాత్యసంగీతం.

యు.పి.గ్రామంలో నరబలి

బస్తీ, ఏప్రిల్ 12— ఉత్తరప్రదేశ్ బస్తీ జిల్లా మాఝిర్ గ్రామంలో నరబలి జరిగినట్టు అనుమానిస్తున్నారు. పది సంవత్సరాల బాలుని ఖండిత శిరస్సు పోలీసులు కనుగొన్నారు. అనుమతు పూలమాల చుట్టి వున్నది. ఆ స్థలంలో పూలు, బియ్యం, ధాన్యం, అర్చనకు వినియోగించే తదితర పూజా ద్రవ్యాలుకూడా స్వాధీనపరుచుకొన్నారు.

దర్యాప్తు జరుగుతున్నది. ఇంకా ఎవరిని అరెస్టు చేయలేదు.

పంజాబు గవర్నరుగా గౌరవ ఫిషర్‌గా నియమితులైన వైద్య వాచస్పతి, కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ. వీరు జలంధర్‌లోని కల్ప పార్మసీ స్థాపకులు, సహకర్తలు అనే ప్రసిద్ధ ఔషధాన్ని తయారు చేసిన వారు

నమ్మకమైన
పాతబియ్యం
పరిశుభ్రముగా బాగుచేయబడినవి
శ్రీవిజయరైస్ కంపెనీ
లో - లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్:73704.
ఫోన్ చేసినవెంటనే,
స్వల్పభార్జీలతో హోమ్,
డెలివరీ చేయబడును.
మరియు
శ్రీ విజయలక్ష్మి రైస్‌స్టోర్స్
కృష్ణలంక, విజయవాడ-2.
ఫోను : 61589



పిల్లలు త్వరితంగా శక్తి ఖర్చు చేసేసుకుంటారు...



గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!
అలసట తదనంతర తదుపరులపై దృష్టిని కేంద్రీకరించేందుకు కావలసిన కొత్త శక్తి కలిగి ఉండేలా పిల్లలకు నిముషాల్లో తాదాదాన్ని సమకూరుస్తుంది గ్లాక్సోస్-డి. దురికరమైన గ్లాక్సోస్-డిని వాళ్ళ దగ్గరలో బేరా చానంతట దానికే తీసుకోవచ్చు. నిముషాల్లో మీకు తిరిగి శక్తిని సమకూరుస్తుంది.
శరీరాన్ని నిముషాల్లో శక్తివంతం చేస్తుంది
గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు



మీ మోటార్లు ఆగిపోకుండా రక్షించుకోండి.
ఎమ్ఇఐ స్టార్టర్లు
వాటిని ఎంతో బాగా రక్షిస్తాయి
మీ మోటార్లు కాలిపోయి వృథా ఖర్చు కాకుండానూ, కాలిపోవడం వలన ఆగిపోకుండా పూడేందుకు యుంబిలి డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టర్లు లైట్ డిఎల్ఎసిపి అమర్చుకోగలరు. యుంబిలి స్టార్టర్లు అనవసరమైన రిపేర్లకయే ఖర్చు, కాలయాపన నివారిస్తుంది. మోటార్ ఎంపిలు, ఇంజన్లు, పెట్టెలు మిక్కావలసిన రీతిలో అనుసరణం పనిచేసేందుకు తోడ్పడతాయి.
గ్యారంటీ కార్డుతో లభించే అసలైన యుంబిలి స్టార్టర్లు మాత్రమే కొనాలని అడగండి. నకిలీ వస్తువులు మాత్రం కొనకండి.
safest for everything electric power can
తయారుచేయువారు:
ది మైసూర్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లి.
బెంగుళూరు.
అమ్మకం పరిమిత సంస్థలు:
MEI ఐఎఎస్ హైదరాబాద్ ప్రై. లి.
173, 2వ అంతస్తు, భరేమ్జాహి,
నార్త్ రోడ్, హైదరాబాద్ 500 004
(ఆం.ప్ర.)
సహకార కార్యాలయాలు: బొంబాయి
• ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • బెంగుళూరు
బ్రాంచీలు:
10-50-23, రాక్‌హిల్
విశాఖపట్టణం-530 003
ఫోను : 5092
5-1-38, ర్యాంప్‌రోడ్
సికింద్రాబాద్
ఫోను : 73227

ఆంధ్రజ్యోతి వచిత్రవారపత్రిక చదవండి

ఈ దిగువ కేంద్రాలలో విజయఢంకా మ్రోగిస్తున్న చిత్రం

విజయవాడ	....	బడ్డీ టాకీస్	చిత్తూరు	....	గురునాథ్ టాకీస్
విజయవాడ	....	కనకదుర్గా టాకీస్	కర్నూలు	....	వెరైటీ
గుంటూరు	....	నాజ్ థియేటర్	కర్నూలు	....	రవి
గుంటూరు	....	అశోక్	కడప	....	రహమ్మతియ
విశాఖపట్టణం	....	సరదంగ్ థియేటర్	బళ్ళారి	....	రాధిక (ఎయిర్‌కూల్డ్)
విశాఖపట్టణం,	....	దసపల్లా చిత్రాలయ	బళ్ళారి	....	మజారక్
రాజమండ్రి	....	హ్యాపీ టాకీస్	గుంతకల్లు	....	గీత
రాజమండ్రి	....	కృష్ణా పిక్చర్ ప్యాలెస్	గుంతకల్లు	....	వెంకటేశ్వర
కాకినాడ	....	లక్ష్మి ఎ. సి.	అనంతపూర్	....	త్రివేణి
కాకినాడ	....	థియేటర్ సర్వీస్ ఎ. సి.			
నెల్లూరు	...	రేవతి మహల్			
ఏలూరు	....	శ్రీ గోపాల కృష్ణ టాకీస్			
ఏలూరు	....	విశ్వశాంతి థియేటర్			
భీమవరం	....	వెంకట్రామా			
విజయనగరం	....	మినర్వా టాకీస్			
మచిలీపట్టణం	....	రాధికా థియేటర్			
గుడివాడ	....	శ్రీ గంగా మహల్			
తెనాలి	....	స్వరాజ్య టాకీస్			
శ్రీకాకుళం	....	శ్రీ రామకృష్ణా థియేటర్			
అనకాపల్లి	....	సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్			
అమలాపురం	....	వెంకటేశ్వర టాకీస్ థియేటర్			
తణుకు	....	వెంకటేశ్వర టాకీస్			
రాజమండ్రి	....	విజయా టాకీస్			
ఒంగోలు	....	రత్నా మహల్			
చీరాల	....	శాంతి			
చీరాల	....	నాజ్			
పాలకొల్లు	....	నీరజా టాకీస్			
★	☆	★			
హైదరాబాద్	....	బసంత్			
హైదరాబాద్	....	కమల్			
హైదరాబాద్	....	మీరా			
బాలాసాగర్	....	శోభన			
సికింద్రాబాద్	....	చిత్రాంజలి			
పరకాల	....	దుర్గా			
ఖమ్మం	....	సుందర్			
మిర్యాలగూడ	....	వెంకటేశ్వర			
★	☆	★			
తిరుపతి	....	వి. ఎం. మహల్			